## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:312 | శనివారం జూన్ 13, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# ఆ కారణంతోనే పవన్ సభకు అనుమతివ్వలేదు:



- పవన్ సభకు అనుమతి నిరాకరణ.
- కారణం శాంతిభద్రతలేనన్న సీఎం.
- పవన్‌కు పూర్తి స్వేచ్ఛ ఉందన్నారు.
- భాజపాపై రేవంత్ విమర్శలు.
- కిషన్‌రెడ్డిపై ఆరోపణలు.
- హిట్లర్ వ్యాఖ్యలను ఖండించిన సీఎం.

దిల్లీ: తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ వ్యవహారంలో రిటర్నింగ్ అధికారి (ఆర్వో) భాజపా (దీభ్రీ) కార్యకర్తలా వ్యవహరించారని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్‌ను భాజపా ఆదర్శంగా తీసుకుందని.. ఆ పార్టీ నేతలు ఆయనలా ప్రవర్తిస్తున్నారని వ్యాఖ్యానించారు. ఉత్తర కొరియాలోనూ ఎన్నికలు జరుగుతాయని, ఫలితాలు మాత్రం అధ్యక్షుడు చెప్పిన విధంగా వస్తాయన్నారు. దిల్లీలో మీడియాతో చిట్‌చాట్‌లో రేవంత్ మాట్లాడారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిపై ఆయన విమర్శలు చేశారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ సభకు హైదరాబాద్‌లో అనుమతి నిరాకరించిన అంశంపైనా సీఎం స్పందించారు.

### కేటీఆర్ చెప్పినట్లు కిషన్‌రెడ్డి డ్రామా

“మధ్యప్రదేశ్‌లో భాజపాకు సరిపడా సంఖ్యా బలం లేకపోయినా.. రాజ్యసభ స్థానానికి మూడో అభ్యర్థిని పోటీకి పెట్టారు. ఇప్పటి వరకు భాజపా ఓటు చోరీ మాత్రమే చేసింది.. ఇప్పుడు సీట్ చోరీ కూడా మొదలుపెట్టింది. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఎక్కడైనా తెలంగాణకు అనుకూలంగా మాట్లాడినట్లు నిరూపించాలి. ఎవరి వద్ద వ్యతిరేకంగా మాట్లాడారో వాళ్లే నాకు చెప్పారు. పోలవరం కోసం 4 మండలాలను ఏపీలో కలిపారు. అదేరీతిలో తెలంగాణ కోసం మహారాష్ట్ర నుంచి 1500 ఎకరాలు సాధించలేరా మహారాష్ట్రను ఒప్పించే వరకు క్యాబినెట్ సమావేశానికి రానని కిషన్‌రెడ్డి, 2లో..

## జనసముద్రం డైరెక్టర్ గోపాల్ జన్మదినం సందర్భంగా రక్తదానం చేసిన జూటూరి సురేష్


విజయవాడ / కృష్ణాజిల్లా:



సమాజ సేవలో ముందుండే ‘జనసముద్రం’ సంస్థ డైరెక్టర్ గోపాల్ జన్మదినాన్ని పురస్కరించుకుని, కృష్ణాజిల్లా జనసముద్రం ప్రతినిధి జూటూరి సురేష్ స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.

ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ.. “ఒక్క రక్తదానం ఎంతోమంది ప్రాణాలను నిలబెడుతుంది. యువత ముందుకు వచ్చి రక్తదానం చేయాలి. సమాజ సేవలో ఎల్లప్పుడూ ముందుండే మా డైరెక్టర్ గోపాల్ జన్మదినం సందర్భంగా ఈ సామాజిక కార్యక్రమం చేపట్టడం చాలా ఆనందంగా ఉంది” అని తెలిపారు. ప్రాణాపాయంలో ఉన్న రోగులకు రక్తం అందించి ఆదుకునే ఈ గొప్ప కార్యాన్ని చేపట్టిన జూటూరి సురేష్‌ను పలువురు అభినందించారు. జన్మదినం జరుపుకుంటున్న గోపాల్‌కు

## అమెరికా దౌత్యవేత్తకు మరోసారి భారత్ సమన్లు





2లో

## వచ్చే ఏడాది మార్చి వరకు బీబీనగర్ ఎయిమ్స్ అందుబాటులోకి

అమీర్‌పేట: బీబీనగర్‌లో నిర్మిస్తున్న ఎయిమ్స్ ఆసుపత్రిని వచ్చే ఏడాది ఫిబ్రవరి- మార్చి నాటికి ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి వెల్లడించారు. సనత్‌నగర్‌లోని ఈఎస్ఐసీ ఆసుపత్రిని కూడా మరో రూ.వెయ్యి కోట్లతో అభివృద్ధి చేయనున్నామన్నారు. అమీర్‌పేట, సనత్‌నగర్ పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో నూతనంగా ఏర్పాటు చేసిన వైద్య పరికరాలను శుక్రవారం కిషన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా అమీర్‌పేట యూపీహెచ్‌సీలో మీడియాతో కిషన్‌రెడ్డి మాట్లాడారు.

పేజ 2లో ▶



## ప్రజలు అధికారంతో పాటు .. అతి పెద్ద బాధ్యత అప్పగించారు



ప్రజాస్వామ్యంలో అంతిమ న్యాయనిర్ణేతలు ప్రజలేనని జనసేన అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. 2024 ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పు.. రాష్ట్ర భవిష్యత్‌కు కొత్త దిశను చూపిన చారిత్రాత్మక నిర్ణయమని అన్నారు. కూటమి ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. ప్రజలు రెండేళ్ల క్రితం కేవలం అధికారాన్ని మాత్రమే కాకుండా బాధ్యతను కూడా అప్పగించారని చెప్పారు. ఆ బాధ్యతను నెరవేర్చేందుకు ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలు సమిష్టిగా కృషి చేస్తున్నాయని తెలిపారు. గ్రామమే దేశ అభివృద్ధికి కేంద్ర బిందువని పేర్కొన్న పవన్.. పిల్లల నుంచి పెద్దల వరకు ప్రతి ఒక్కరి భవిష్యత్తును ప్రభావితం చేసే నిర్ణయాలు గ్రామ పంచాయతీల స్థాయిలోనే జరగాలని అన్నారు. గ్రామంలో పరిష్కరించాల్సిన సమస్యలు మండల, జిల్లా లేదా ఎమ్మెల్యే స్థాయికి వెళ్లకుండా స్థానికంగానే పరిష్కారం కావాల్సిన అవసరం ఉందని చెప్పారు.

పేజి 2లో ▶

- ప్రజలు ఇచ్చిన తీర్పుతో రాష్ట్ర భవిష్యత్‌కు కొత్త దిశ
- గ్రామాల అభివృద్ధితోనే దేశం బలపడుతుంది
- సమస్యలు గ్రామస్థాయిలోనే పరిష్కారం కావడం మేలు
- సమిష్టి కృషితోనే విశాఖ ఉక్కును కాపాడుకోగలిగాం
- యువత ఆశయాలు, అభివృద్ధి కోసం సమిష్టిగా కృషి
- రెండేళ్ల విజయోత్సవంలో డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్

## మంత్రాలయంలో వైకాపా మూకల కవ్వింపు చర్యలు



కౌతాళం: కర్నూలు జిల్లా మంత్రాలయంలో వైకాపా మూకలు కవ్వింపు చర్యలకు పాల్పడ్డాయి. మాధవరంలోని మంత్రాలయం తెదేపా ఇన్‌ఛార్జ్ రాఘవేంద్రరెడ్డి క్యాంప్ కార్యాలయం ముందు వైకాపా కార్యకర్తలు బాణసంచా కాల్చుతూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కొందరు తొడలు కొడుతూ అత్యుత్సాహం ప్రదర్శించారు. వైకాపా మూకలను తెదేపా నేతలు, కార్యకర్తలు అడ్డుకునేందుకు యత్నించారు. ఈ క్రమంలో రెండు వాహనాలకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పుపెట్టారు. దీంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొనడంతో పోలీసులు ఇరు వర్గాలను చెదరగొట్టారు.

పేజి 2లో ▶

## రప్పా..రప్పా అంటే చూస్తూ ఊరుకునేది లేదు

కూటమి పాలనలో జేసీబీలు, దాడులు, హత్యలు, బూతులు లేవని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. రెండేళ్ల కూటమి ప్రభుత్వ నమ్మకం, సంక్షేమంపై తిరుపతి దామినీడులో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి మాట్లాడుతూ.. వేంకటేశ్వరస్వామి జోలికి వెళ్లొద్దని నాటి సీఎంను హెచ్చరించామని.. దేవుడితో పెట్టుకుంటే పరిస్థితి ఏంటో ఇవాళ అనుభవిస్తున్నారని వ్యాఖ్యానించారు. రాయలసీమ అంటే ఎన్టీఆర్‌కు చాలా ప్రేమ అని తెలిపారు. నాడు కరువు వస్తే జోలె పట్టుకుని సీమ ప్రజలను ఆదుకున్నారని ఆనాటి జ్ఞాపకాలను గుర్తుచేశారు. రాయలసీమను రాయల్‌సీమగా మార్చామని మంత్రి చెప్పారు. రాయలసీమలో రత్నాలు పండేలా చేసిన వ్యక్తి సీబీఎన్ అని కొనియాడారు. గొడ్డలి పార్టీ అరాచక పాలన చూశామన్నారు. టీడీపీ జెండా లేకుండా చేస్తామని నాడు వైసీపీ నేతలు ప్రగల్భాలు పలికారని.. ఇవాళ ప్రజలే వైసీపీ జెండా పీకేసి టీమ్ 11 తీర్పు ఇచ్చారని సెటైర్ విసిరారు.

పేజి 2లో ▶

- రెడ్‌బుక్ తనపని తను చేసుకుంటూ పోతుంది
- రాయలసీమను రాయల్ సీమగా మార్చాం
- మనది గూగుల్ అయితే..వారిది గొడ్డలి
- తిరుపతి సభలో మంత్రి లోకేశ్ వ్యాఖ్యలు



## ఎవరితోనూ పొత్తులుండవ్.. పోటీ భాజపాతోనే: కేటీఆర్



హైదరాబాద్: సీఎం రేవంత్‌రెడ్డి తో తనకు వ్యక్తిగత పంచాయితీ లేదని.. ప్రభుత్వాన్ని నడుపుతున్న విధానం తనతో సహా చాలా మందికి నచ్చడంలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ (ఖు=) అన్నారు. మున్సిపల్ శాఖ సీఎం పరిధిలో ఉందని.. హైదరాబాద్‌లో వర్షం పడి ప్రజలకు ఇబ్బంది ఎదురైతే బాధ్యత ఎవరిదని ప్రశ్నించారు. గతంలో 50 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీ.. నగరాన్ని అద్దంలా మాకు అప్పగిస్తే.. మేం చెడగొట్టామా? అని ఎద్దేవా చేశారు. హైదరాబాద్‌లో మీడియాతో చిట్‌చాట్‌లో కేటీఆర్ మాట్లాడారు.

2లో

# స్వర్ణాంధ్రే శ్వాసగా పాలన సాగిస్తున్నాం

ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రానికి ఆక్సిజన్ ఇచ్చి కేంద్రం బతికించిందని చెప్పుకొచ్చారు. అమరావతి, పోలవరం, రైల్వే జోన్ అంశాల్లో కేంద్ర సహకారం దక్కిందన్నారు. అన్ని వ్యవస్థలను గాడిలో పెడుతున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందులున్నా.. ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నామని చంద్రబాబు తెలిపారు. ఎక్కడా లేనివిధంగా ఏపీలో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామన్నారు. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన లక్ష్యాలతో ముందుకెళ్తున్నామని చెప్పారు. 63 లక్షల మందికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అందజేశామని, ఎంతమంది పిల్లలుంటే అంతమందికీ తల్లికి వందనం పథకం ద్వారా డబ్బులు ఇస్తున్నట్లు తెలిపారు. అన్నదాత సుఖీభవ కింద రైతులకు ఏడాదికి రూ.20 వేలు అందజేస్తున్నామన్నారు. రైతులు, గీత కార్మికులు, వ్డడెర్లు, చేనేతలు సహా అన్ని వర్గాలను ఆదుకున్నామని తెలిపారు. పి4 ప్రయోగంతో ఆర్థిక అసమానతలను తగ్గించామన్నారు. నా రాజకీయ ప్రయాణం తిరుపతిలోనే మొదలు పెట్టా. ఇదే రోజున నాలుగోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశా.. రెండేళ్లయింది. రాష్టాన్ని గెలిపిద్దామని 2024 ఎన్నికల్లో మోదీ, పవన్, నేను కలిశాం. ప్రజల ఆశీర్వాదంతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. విభజన వల్ల కొంత నష్టపోతే.. గత ప్రభుత్వం వల్ల పూర్తిగా నష్టపోయాం. 2019లో ప్రజావేదిక కూల్చివేతతో విధ్వంసం ప్రారంభమైంది. విధ్వంస పాలన వల్ల వ్యవస్థలన్నీ నిర్వీర్యమయ్యాయి. గత ప్రభుత్వ విధ్వంసంతో పారిశ్రామికవేత్తలు రాష్ట్రం నుంచి వెళ్లిపోయారు. తప్పుడు కేసులు పెట్టి జైళ్లకు పంపి వేధించారు. ఒక్క నోటీసు కూడా ఇవ్వకుండా నన్ను 53 రోజులు జైల్లో ఉంచారు. పవన్ కల్యాణ్‌ను అడుగడుగునా అడ్డుకొని వేధించారు. మూడు రాజధానుల పేరుతో మూడుముక్కలాట ఆడి చిచ్చు పెట్టారని మండిపడ్డారు. ఎన్నికల్లో విజయం చూసి పొంగిపోలేదు.. రాష్ట్ర దుస్థితి చూసి కుంగిపోలేదు. హంద్రీనీవా పూర్తి చేసి కుప్పానికి నీళ్లు తీసుకొచ్చాం. ఈ ఏడాది కల్యాణి డ్యామ్‌కు నీరు తీసుకొచ్చి.. శ్రీశైలం మల్లన్న, తిరుపతి వెంకన్నను కలుపుతాం. అన్ని రంగాలపై ఏడు శ్వేతపత్రాలు విడుదల చేశాం. ప్రజా ప్రభుత్వం నడిపించే వ్యక్తిగా అన్ని వివరాలు బహిర్గతమే. డబుల్ ఇంజిన్ సర్కారు వల్ల ప్రయోజనాలు ఇవాళ చూస్తున్నాం. వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రానికి ఆక్సిజన్ ఇచ్చి కేంద్రం బతికించింది. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా.. ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నాం. పోలవరం, అమరావతి, విశాఖ స్టీల్ ప్లాంట్, రైల్వే జోన్ సహా అనేక విషయాల్లో కేంద్రం అండగా నిలిచింది. విశాఖ, అమరావతి, తిరుపతి కేంద్రంగా అన్ని జిల్లాలను అభివృద్ధి చేస్తున్నాం. అన్ని నియోజకవర్గాలను అభివృద్ధి చేస్తాం. ఎన్టీఆర్ భరోసా.. దేశంలోనే అతిపెద్ద సంక్షేమ కార్యక్రమం అన్నారు. గిట్టుబాటు ధర లేకపోతే రైతులను ఆదుకునే కార్యక్రమాలు చేస్తున్నాం. పీ4 ద్వారా ఆర్థిక అసమానతలు తగ్గిస్తున్నాం. ఓటమి ఎరుగని నాయకుడు నరేంద్రమోదీ. గుజరాత్, ఢిల్లీలో మోదీ అనేక కార్యక్రమాలు చేయగలిగారు. 12 ఏళ్లలో ప్రధాని మోదీ సారథ్యంలో దేశం అభివృద్ధివైపు దూసుకెళ్లిందని సీఎం అన్నారు. 2024 ఎన్నికల్లో కూటమి అఖండ విజయం సాధించిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్రాన్ని గెలిపిద్దాం.. ప్రజాస్వామ్యాన్ని కాపాడదామని ప్రజలను కోరామని తెలిపారు. 2024లో 57 శాతం ఓట్ షేర్.. 94 శాతం స్ట్రయిక్ రేట్ సాధించామని చెప్పుకొచ్చారు. 2024లో రాష్ట్రాన్ని ప్రజలే కాపాడుకున్నారని అన్నారు. తన రాజకీయ ప్రయాణం తిరుపతిలోనే మొదలైందన్నారు. రాష్ట్రం, దేశం బాగుండాలని కోరుకునే వ్యక్తి పవన్ అని చంద్రబాబు వెల్లడించారు. వైసీపీ పాలనలో రాష్ట్రాన్ని విధ్వంసం చేశారని సీఎం విమర్శించారు. ప్రజా వేదిక కూల్చివేతతో జగన్ అరాచక పాలన మొదలైందని అన్నారు. కేంద్ర పథకాలు, సాగునీటి ప్రాజెక్టులను పక్కన పడేశారని మండిపడ్డారు. అప్పులు, అరాచకాలు, ఆర్థిక విధ్వంసం తప్ప జగన్ చేసిందేమీలేదని విమర్శించారు. అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేశారన్నారు. కేసులు, జైళ్లతో చీకటి పాలన సాగించారని దుయ్యబట్టారు. అలాంటి దశలో నాలుగోసారి సీఎంగా బాధ్యతలు స్వీకరించినట్లు తెలిపారు. ఏపీలో చీకటి పాలన పోయి.. ప్రజాపాలన వచ్చిందన్నారు. 21వ శతాబ్దం ప్రధాని మోదీదే అని సీఎం స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్‌తో దేశానికి మోదీ ఆత్మస్థైర్యం ఇచ్చారన్నారు. 2047 నాటికి భారత్ ప్రపంచంలోనే తిరుగులేని శక్తిగా మారుతుందని ధీమా వ్యక్తం చేశారు. మోదీ పాలనలో భారత్ ప్రతిష్ఠ పెరిగిందని వెల్లడించారు. పుట్టపర్తిలో ఐదో తరం ఫైటర్‌జెట్ తయారుకాబోతోందన్నారు. తిరుపతిలో బుల్లెట్ ఫ్యాక్టరీ వస్తోందని, రాయలసీమ ఇప్పుడు బంగారుసీమ కాబోతోందన్నారు. వచ్చే నెలలో రాయలసీమ స్టీల్ ప్లాంట్‌ను ప్రారంభిస్తామని తెలిపారు. జొన్నవాడలో బంగారం వెలికితీస్తామన్నారు. గ్రీన్ ఎనర్జీ, సోలార్, విండ్ పవర్‌పై దృష్టి సారించినట్లు చెప్పారు. రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా తయారుచేస్తున్నామని తెలిపారు. రూ.లక్ష కోట్లతో రాయలసీమ ముఖచిత్రాన్ని కాపాడతామన్నారు. కల్యాణి డ్యామ్‌కు ఈ ఏడాది నీళ్లు తీసుకొస్తున్నామన్నారు. 3 రాజధానుల పేరుతో మూడుముక్కలాట ఆడారని మండిపడ్డారు. '3 రాజధానులు కాదు.. 3 ప్రాంతాల అభివృద్ధే లక్ష్యం' ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు కూడా ఈసభలో పాల్గొన్నారు.

## ట్రాఫిక్ సిబ్బందికి వేసవి రక్షణ కోసం కిట్లు పంపిణీ చేసిన అన్నమయ్య జిల్లా ఎస్పీ





**జనసముద్రం న్యూస్, మదనపల్లె, జూన్ 12:**
రోజురోజుకూ భగభగమంటున్న ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని, రోడ్లపై నిరంతరం విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీసుల ఆరోగ్య రక్షణకు అన్నమయ్య జిల్లా పోలీస్ యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపట్టింది. రాష్ట్ర డీజీపీ శ్రీ హరీష్ కుమార్ గుప్తా ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు, శుక్రవారం మదనపల్లెలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో ట్రాఫిక్ సిబ్బందికి జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ గారు వేసవి రక్షణ కిట్లను పంపిణీ చేశారు. ఎండ వేడిమి నుంచి ఉపశమనం పొందేలా ఒక్కో సిబ్బందికి సూర్యుని ప్రమాదకరమైన అతినీలలోహిత కిరణాల నుంచి కళ్లను కాపాడే గాగుల్స్, తెల్లటి టోపీలు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, స్టీల్ వాటర్ బాటిళ్లతో పాటు రెండు జతల ట్రాఫిక్ యూనిఫామ్‌లను ఎస్పీ గారు స్వయంగా అందజేశారు.

ఈ సందర్భంగా ఎస్పీ గారు సిబ్బంది యోగక్షేమాలను ఆప్యాయంగా అడిగి తెలుసుకోవడంతో పాటు, మదనపల్లె పట్టణంలోని వివిధ రద్దీ కూడళ్లలో వారు నిర్వర్తిస్తున్న విధులపై ఆరా తీశారు. అనంతరం సిబ్బందిని ఉద్దేశించి ఎస్పీ గారు మాట్లాడుతూ.. "తీవ్రమైన ఎండల్లోనూ ప్రజల భద్రత, సుగమమైన ట్రాఫిక్ నిర్వహణ కోసం మీరు పడుతున్న శ్రమ అభినందనీయం. విధి నిర్వహణ ఎంత ముఖ్యమో, మీ ఆరోగ్య రక్షణ కూడా అంతే ముఖ్యం. ఎండ తీవ్రతను తట్టుకునేలా విధుల్లో ఉన్నప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ఎప్పటికప్పుడు ఓఆర్ఎస్ ద్రావణం, మంచినీరు తాగుతూ డీహైడ్రేషన్ బారిన పడకుండా ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి" అని సూచించారు.

ఈ కార్యక్రమంలో మదనపల్లె ట్రాఫిక్ సీఐ గురునాథ్, ట్రాఫిక్ ఆర్ఎస్ఐ రవి, ట్రాఫిక్ మహిళా ఎస్ఐలు గాయత్రి, శివకామిణి, ఆర్ఎస్ఐ చంద్రశేఖర్ తదితర ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆ కారణంతోనే పవన్ సభకు అనుమతివ్వలేదు: సీఎం రేవంత్

మొదటి పేజీ తరువాయి

రాజీనామా చేస్తామని 8 మంది భాజపా ఎంపీలు చెప్పలేరా?ఆ పార్టీ ఎంపీలు గట్టిగా అడిగితే రాష్ట్రానికి నిధులు వస్తాయి కదా! రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్)ను కూడా కిషన్‌రెడ్డి అడ్డుకుంటున్నారు. కేటీఆర్ చెప్పినట్లు కిషన్‌రెడ్డి డ్రామా ఆడుతున్నారు.

### హిట్లర్ ఆదర్శమని ఎప్పుడూ చెప్పలేదు

తెలంగాణకు వచ్చివెళ్లేందుకు.. పోటీ చేసేందుకు పవన్‌కల్యాణ్‌కు పూర్తి స్వేచ్ఛ ఉంది. ప్రజలకు వ్యతిరేకంగా మాట్లాడినందునే పవన్ విషయంలో మా మంత్రులు స్పందించారు. శాంతిభద్రతల కారణంతోనే ఆయన సభకు అనుమతి ఇవ్వలేదు. ఏపీలో చాలాసార్లు జగన్ సభలకు అనుమతి ఇవ్వలేదు. ఎందుకు అనుమతి ఇవ్వలేదో పవన్‌కల్యాణ్ చెప్పాలి. ప్రధాని మోదీనే నన్ను కౌగిలించుకున్నారు.. నేను కాదు. హిట్లర్ నాకు ఆదర్శమని నేనెప్పుడూ చెప్పలేదు. ప్రజాస్వామ్యంలో ఉన్నవాళ్లు ఎవరైనా హిట్లర్ ఆదర్శమని అంటారా?మంత్రివర్గ విస్తరణపై అధిష్ఠానం వద్ద చర్చ జరగలేదు" అని రేవంత్‌రెడ్డి తెలిపారు.

## ఎవరితోనూ పొత్తులుండవ్.. పోటీ భాజపాతోనే: కేటీఆర్

మొదటి పేజీ తరువాయి

**నీరు నిలిస్తే బాధ్యత మాదా?**

"బీఆర్ఎస్ హయాంలో వ్యూహాత్మక నాలాల అభివృద్ధి కార్యక్రమం (ఎస్ఎన్‌డీపీ) చేపట్టి మెరుగు చేస్తే.. రేవంత్‌రెడ్డి అధికారంలోకి రాగానే దాన్ని రద్దు చేశారు. నీళు నిలవకపోతే క్రెడిట్ తీసుకుంటారు.. నిలిస్తే బీఆర్ఎస్‌ది బాధ్యత అంటారా? ఉన్న నగరంపై సీఎంకు అవగాహన లేదు కానీ.. ఫ్యూచర్ సిటీ అని ప్రగల్బాలు పలుకుతున్నారు. రేవంత్ సీఎం కాగానే ఎయిర్‌పోర్టుకు మెట్రోను రద్దు చేశారు. బీఆర్ఎస్ అధికారంలో ఉండి ఉంటే ఈ పాటికే పూర్తయ్యేది. ఆ మెట్రో లైన్ పూర్తయి ఉంటే సమస్య ఇంత ఉండేది కాదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు అయింది. ఎల్ అండ్ టీ నుంచి మెట్రోను లాక్కోవడం తప్ప చేసిందేంటి? హైడ్రానే అన్నీ చేస్తోందని చెప్పి అధికారాలు ఇచ్చి బ్లాక్‌మెయిలింగ్ వ్యవస్థలా చేశారు.

**జారుడుబండపై కాంగ్రెస్..**

కేసీఆర్ బస్సు యాత్ర ఉంటుంది.. ఎప్పుడనేది తర్వాత తెలుస్తుంది. ా×=, సభ్యత్వ నమోదుపై దాదాపు 60 నియోజకవర్గాల్లో సమావేశాలు పూర్తయ్యాయి. 15 రోజుల్లో అవి పూర్తవుతాయి. త్వరలో అన్ని నియోజకవర్గాల వారీగా శిక్షణ ఉంటుంది. వచ్చే నెలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపడతాం. వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మూడో స్థానంలో ఉంటుంది. బీఆర్ఎస్‌కు భాజపాతోనే పోటీ. తెలంగాణ వచ్చిన తర్వాత ఎవరితోనూ పొత్తులు పెట్టుకోలేదు.. భవిష్యత్‌లోనూ ఉండవు. కాంగ్రెస్, భాజపాకు అంత రీచ్, క్యాడర్ లేదు. బీఆర్ఎస్‌కు బలమైన నాయకత్వం, క్యాడర్ ఉంది. కాంగ్రెస్ జారుడుబండపై ఉంది.. కిందికే తప్ప పైకి వెళ్లలేరు. మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ తిరస్కరించడం సరికాదు. ఈ వ్యవహారంలో తెలంగాణ కాంగ్రెస్ నుంచే సమాచారం వచ్చిందని మహారాష్ట్ర మంత్రి చెప్పారు. తెలంగాణ కాంగ్రెస్‌లో బ్లాక్ షీప్ ఎవరో రాహుల్ గాంధీ తేల్చాలి"అని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

**డీలిమిటేషన్‌లో దక్షిణాది వాటా తగ్గితే ఊరుకోం**

వచ్చే నెలలో కేంద్రం మళ్లీ డీలిమిటేషన్ బిల్లు తెస్తుందనే సమాచారం తమకుందని కేటీఆర్ అన్నారు. దేశం మొత్తం కాకున్నా.. తెలంగాణ, ఏపీలో నియోజకవర్గాల సంఖ్య పెంచాలన్నారు. "జమిలి ఎన్నికల విషయంలో ఏం జరుగుతుందో చూడాలి. డీలిమిటేషన్‌లో దక్షిణాదికి ఉన్న 24 శాతం వాటా తగ్గితే ఊరుకునేది లేదు. మంచి

## అమెరికా దౌత్యవేత్తకు మరోసారి భారత్ సమన్లు

మొదటి పేజీ తరువాయి

భారత విదేశాంగ శాఖ మరోసారి దిల్లీలోని అమెరికా దౌత్యవేత్త జేసన్ మీక్స్‌కు సమన్లు జారీ చేసింది. ఒమన్ తీరంలో భారతీయులతో వెళ్తున్న నౌకలపై గత నాలుగు రోజుల వ్యవధిలోనే అమెరికా మూడు సార్లు దాడులు చేసింది. గురువారం కూడా ఓ నౌకపై దాడి జరగ్గా 20 మంది భారతీయ సిబ్బంది సురక్షితంగా బయటపడ్డారు. ఈ దాడుల్ని ఖండించిన భారత్ తాజాగా అమెరికా రాయబారికి సమన్లు జారీ చేసింది. అంతకుముందు ఓ నౌకపై దాడి ఘటనలో.. ముగ్గురు భారతీయులు గల్లంతైన సమయంలోనూ భారత్ సమన్లు జారీ చేసిన విషయం తెలిసిందే.

పశ్చిమాసియా సముద్ర జలాల్లో వాణిజ్య నౌకాయానానికి పెరుగుతున్న ముప్పుపై విదేశాంగ శాఖ ఆందోళన వ్యక్తం చేసింది. మరోవైపు, అమెరికా నౌకాదళం దాడి చేయడంతో ఒమన్ తీరంలో బుధవారం గల్లంతైన ముగ్గురు భారతీయ నావికులు మృతిచెందడంతో అక్కడ ఉన్న భారతీయులకు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ షిప్పింగ్ (ఐ+ూ) కీలక సూచనలు చేసింది. హర్మూజ్, ఒమన్ తీరాల్లో పని చేస్తున్న దాదాపు 18వేల మంది నావికులకు సముద్ర భద్రతా సంబంధిత అడ్వైజరీని జారీ చేసింది.

## ఎయిరిండియా విమాన దుర్ఘటనపై దర్యాప్తు కొనసాగుతోంది:

అహ్మదాబాద్ ఎయిరిండియా విమాన దుర్ఘటన జరిగి నేటికి ఏడాది అయింది. ఈ నేపథ్యంలో కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు స్పందించారు. విమాన ప్రమాదంపై జాతీయ, అంతర్జాతీయ నిబంధనలకు అనుగుణంగా నిష్పక్షపాతంగా దర్యాప్తు కొనసాగుతోందని తెలిపారు. బాధిత కుటుంబాలకు సానుభూతి ప్రకటించారు. ప్రమాదానికి గల కారణాలను సమగ్రంగా నిర్ధరించడానికి ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో కృషి చేస్తోందన్నారు. ప్రమాదంపై త్వరలో తుది నివేదిక వస్తుందని.. దాని ఆధారంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. విమానయాన భద్రతను మరింత మెరుగుపరిచేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ దుర్ఘటనకు సంబంధించి తప్పుడు ప్రచారాలు చేయొద్దని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు.

దర్యాప్తులో గణనీయమైన పురోగతి సాధించాం: ఏఏఐబీ

అంతర్జాతీయ సమీక్షలు, సంప్రదింపు ప్రక్రియలు పూర్తయిన తర్వాత విమాన ప్రమాదంపై తుది నివేదిక విడుదల చేస్తామని ఈ దుర్ఘటనపై దర్యాప్తు చేస్తున్న ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏబీఐ) వెల్లడించింది. ప్రమాదానికి అసలు కారణం తెలుసుకొనేందుకు ఫ్లైట్ రికార్డర్ డేటా, ఇంజిన్ భాగాలు, ఇతర ఆధారాలను విశ్లేషిస్తున్నామని తెలిపింది. ఇప్పటివరకు దర్యాప్తులో గణనీయమైన పురోగతి సాధించామని.. అందులో కనుగొన్న విషయాలను నిర్ధరించుకొనేందుకు పరీక్షలు నిర్వహిస్తున్నారని పేర్కొంది.

గతేడాది అహ్మదాబాద్‌లో టేకాఫ్ అయిన వెంటనే ఎయిరిండియా విమానం కుప్పకూలిన ఘటనలో 241 మంది ప్రాణాలు కోల్పోవడం అందరినీ విషాదానికి గురిచేసిన విషయం తెలిసిందే. ఆ ప్రమాదంలో విశ్వాస్ కుమార్ అనే వ్యక్తి మాత్రమే ప్రాణాతో బయటపడ్డారు. విమానం హాస్టల్ భవనంపై కూలడంతో మృతుల సంఖ్య 260కి చేరింది. బాధిత కుటుంబాలకు టాటాగ్రూప్ నష్ట పరిహారం చెల్లించింది. ఈ ఘటనపై దర్యాప్తు కొనసాగుతోంది.

## వచ్చే ఏడాది మార్చి వరకు బీబీనగర్ ఎయిమ్స్ అందుబాటులోకి

మొదటి పేజీ తరువాయి

నరేంద్ర మోదీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తరువాత దేశవ్యాప్తంగా కోట్లాది మంది ప్రజలకు ముఖ్యంగా తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతీ పేద కుటుంబానికి రూ.5 లక్షల మేరకు ఉచిత వైద్యం అందించేలా ఆయుష్మాన్ భారత్ పథకాన్ని అమల్లోకి తెచ్చారన్నారు.సనత్‌నగర్‌లోని ఈఎస్ఐసీ, బీబీనగర్‌లోని ఎయిమ్స్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ఈఎస్ఐసీలో నిర్మించిన కొత్త ఓపీ బ్లాక్‌ను కూడా త్వరలో ప్రారంభిస్తామన్నారు. రూ.వెయ్యి కోట్లతో అదనపు భవనాలు, హాస్టల్ వసతులు, మరిన్ని పడకలు ఏర్పాటు చేసి ఈఎస్ఐసీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి సామర్థ్యాన్ని మరింత పెంచుతామన్నారు. సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని అన్ని యూపీహెచ్‌సీల్లో తాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యం కల్పించనున్నామని, అవసరమైన వైద్య పరికరాలను కూడా సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. సీనియర్ ప్రజారోగ్య అధికారిణి డా.హేమలత, జీహెచ్ఎంసీ ఉప కమిషనర్ ఎ.సుజాత, దిశా కమిటీ సభ్యులు బూర్గుల శ్యామ్‌సుందర్, భాజపా జిల్లా అధ్యక్షుడు భరత్‌గౌడ్, ఉపాధ్యక్షులు వెల్లాల రాంమోహన్, ఇతర సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజలు అధికారంతో పాటు .. అతి పెద్ద బాధ్యత అప్పగించారు

మొదటి పేజీ తరువాయి

ప్రస్తుతం ప్రతి చిన్న సమస్య కూడా ఎమ్మెల్యేల వద్దకు వెళ్తోందని, రాష్ట్రంలో ఉన్న వందలాది స్థానిక ప్రజాప్రతినిధుల అధికారాలను బలహీనపరిచి, మొత్తం వ్యవస్థను ఎమ్మెల్యేల చుట్టూ కేంద్రీకరించడం సరికాదన్నారు. వ్యవస్థలు బలహీనపడితే కులాలు, ప్రాంతీయ భావాలు బలపడతాయని హెచ్చరించారు. విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణను అడ్డుకోవడంలో ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల సమిష్టి ప్రయత్నాలు ఫలించాయని పవన్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రయోజనాల విషయంలో కేంద్రంతో సమన్వయం చేసుకుంటూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రజా తీర్పు ఒక తరం భవిష్యత్‌కు నమ్మకాన్ని ఇచ్చిందని, రాష్ట్ర అభివృద్ధి, యువత భవిష్యత్, ఉపాధి అవకాశాల కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని అన్నారు. ప్రజలు మౌనంగా ఉన్నా సరైన సమయంలో తమ తీర్పుతో చరిత్రను మార్చగలరని 2024 ఎన్నికలు మరోసారి నిరూపించాయని పేర్కొన్నారు. అహంకారం, విధ్వంసక రాజకీయాలపై ప్రజాస్వామ్యం సాధించిన విజయమే 2024 ఎన్నికల ఫలితమని పవన్ అభిప్రాయపడ్డారు. అధికారం పంచుకోవడం కోసం కాకుండా బాధ్యతను పంచుకుని రాష్ట్ర అభివృద్ధి కోసం కలిసి పనిచేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగానే గ్రామ స్వరాజ్యం, స్థానిక సంస్థల బలోపేతం, ప్రజాస్వామ్య వికేంద్రీకరణపై పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. జనసేన పార్టీ కేవలం 21 సీట్లకే పరిమితమైందంటూ విమర్శలు చేశారని, రాష్ట్ర ప్రయోజనాల కోసం ఆ రోజు తాము చేసిన రాజకీయ త్యాగమే కూటమి విజయానికి పునాది అయిందని అన్నారు. తెలుగు రాష్ట్రాలు మరింత అభివృద్ధి చెందాలంటే కుల, ప్రాంతీయ పరిమితులను దాటి జాతీయ అభివృద్ధి దిశగా ఆలోచించాలని సూచించారు. గ్రామాలకు నిర్ణయాధికారం, బాధ్యతలు పూర్తిస్థాయిలో చేరాయా అనే అంశంపై ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. పంచాయతీరాజ్ శాఖ బాధ్యతలు స్వీకరించినప్పుడు బ్లీచింగ్ పౌడర్ కొనుగోలు చేయడానికి, జాతీయ పండుగలు నిర్వహించడానికి కూడా నిధులు లేవని అధికారులు చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. ఇలాంటి పరిస్థితిని 'బ్రోకెన్ గవర్నెన్స్'గా అభివర్ణించారు. గ్రామాల్లో రోడ్లు ఎక్కడ వేయాలి? ఎవరికీ ఇళ్లు అవసరం వంటి నిర్ణయాలు కార్యాలయాల్లో కాకుండా ప్రజల మధ్య

గ్రామసభల్లో తీసుకోవాలని పవన్ పేర్కొన్నారు. గ్రామసభలు బలపడితే సర్పంచ్‌లు బలపడతారని, అప్పుడు ఎమ్మెల్యేలు స్థానిక సమస్యల కంటే యువత భవిష్యత్తు, పరిశ్రమలు, అభివృద్ధి వంటి పెద్ద అంశాలపై దృష్టి సారించగలరని అన్నారు. ప్రజాస్వామ్యానికి గ్రామపంచాయతీలే అతిపెద్ద విశ్వవిద్యాలయాలని పేర్కొన్న ఆయన, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాజకీయ ప్రస్థానం కూడా గ్రామస్థాయి నుంచే ప్రారంభమైందని గుర్తు చేశారు. గత రెండేళ్లలో రాజకీయ స్థిరత్వం సాధించడంతో పాటు గ్రామాల వరకు ప్రజాస్వామ్యాన్ని తీసుకెళ్లామని చెప్పారు.

## రప్పా..రప్పా అంటే చూస్తూ ఊరుకునేది లేదు

మొదటి పేజీ తరువాయి

వైసీపీ అరాచకాలు చూస్తూ ఊరుకోమని.. రెడ్‌బుక్ దాని పని అది చేసుకుంటూపోతుందని స్పష్టం చేశారు. రప్పా రప్పా అంటే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. 'మనది గూగుల్... వాళ్లది గొడ్డలి. మనది ఫైటర్‌జెట్.. వాళ్లది ఫ్యాక్షన్. మనది కియా.. వాళ్లది కిడ్నాప్. మనది క్రెడిబిలిటీ.. వాళ్లది క్రిమినాలిటీ' అంటూ మంత్రి లోకేశ్ వ్యాఖ్యానించారు. జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌పై మంత్రి నారా లోకేష్ ప్రశంసలు కురిపించారు. 'ఎక్కడ నెగ్గాలో, ఎక్కడ తగ్గాలో తెలిసిన వ్యక్తి పవన్ అన్న' అని పేర్కొన్నారు. తనకు సొంత అన్న లేని లోటును పవన్ అన్న తీర్చారన్నారు. రాష్ట్రంలో గత ప్రభుత్వంతో పోలిస్తే పరిస్థితులు పూర్తిగా మారిపోయాయన్నారు. 'ఇప్పుడు ఏపీలో బూతులు లేవు, జేసీబీలు లేవు. అక్రమాలు, దౌర్జన్యాలు కనిపించడం లేదు. ప్రజలకు రెండేళ్లుగా స్వాతంత్ర్యం లభించింది' అని పేర్కొన్నారు. గతంలో తాను చేపట్టిన పాదయాత్రలో దేవుడితో పెట్టుకోవద్దు అని చెప్పానని, ఆ మాటలను పట్టించుకోకుండా వ్యవహరించిన వారి పరిస్థితి ఇప్పుడు అందరికీ కనిపిస్తోందని మంత్రి నారా లోకేష్ ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని భారత క్రికెట్ స్టార్ విరాట్ కోహ్లీతో పోల్చిన లోకేష్.. ఆయన నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందన్నారు. వైసీపీ నాయకత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించిన లోకేష్.. 'టీడీపీ జెండా లేకుండా చేస్తామని చెప్పారు. కానీ ప్రజలే వారి జెండాను పీకేశారు' అని అన్నారు. ప్రస్తుతం కొందరు 'రప్పారప్పా' అంటూ హెచ్చరికలు చేస్తున్నారని.. అయితే తాము చూస్తూ కూర్చోమన్నారు. రెడ్ బుక్ తన పని తాను చేసుకుంటూ పోతుందని హెచ్చరించారు.

అభివృద్ధి విషయంలో కూటమి ప్రభుత్వానికి, గత ప్రభుత్వానికి మధ్య తేడాను వివరిస్తూ నారా లోకేష్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'జగన్ అంటే జెన్-జీ కాదు, జగన్ అంటే గొడ్డలి' అంటూ ఎద్దేవా చేశారు. జగన్‌కు క్రెడిట్ తీసుకునే అలవాటు ఉందని ఆరోపించిన లోకేష్.. 'రానున్న రోజుల్లో స్వాతంత్ర్యాన్ని కూడా మా తాత తెచ్చాడని జగన్ చెప్పినా ఆశ్చర్యపోనక్కర్లేదు' అని వ్యాఖ్యానించారు. దేశానికి వచ్చే ప్రతి రూ.100 పెట్టుబడుల్లో రూ.25 ఆంధ్రప్రదేశ్‌కు వస్తున్నాయని చెప్పారు. రాష్ట్రంలో పెట్టుబడుల ప్రవాహం పెరిగిందని లోకేష్ సంతోషం వ్యక్తం చేశారు.

---------

# విద్య అభివృద్ధికి ప్రభుత్వం కృషి,

**•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 12, 2026:





ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేస్తూ విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని తాండూర్ మండల కేంద్రంలో విద్య, సంక్షేమ మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబా పూలే వసతి గృహ నిర్మాణానికి బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్, మండల తహసిల్దార్ జ్యోత్స్న, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్, మహాత్మ జ్యోతిబాపూలే ఆర్ సి ఓ బాల భాస్కర్ లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ పాఠశాలలలో త్రాగునీరు, విద్యుత్, ప్రహరీ గోడ, మూత్రశాలలు ఇతర పూర్తి సౌకర్యాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ క్రమంలో తాండూర్ మండలంలో 1 కోటి 95 లక్షల రూపాయల ఎస్ డి ఎఫ్ నిధుల అంచనా వ్యయంతో మహాత్మ జ్యోతిబాపూలే వసతి గృహ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలలో విద్యార్థినీ విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్, మధ్యాహ్న భోజనాన్ని మెనూ ప్రకారం అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యా సంవత్సరం ప్రారంభం రోజునే పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు అందించడం జరుగుతుందని, ప్రభుత్వ పాఠశాలలను విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు.

అనంతరం బెల్లంపల్లి పట్టణంలోని రామ్ నగర్ ప్రాంతంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల అదనపు తరగతి గదులను జిల్లా కలెక్టర్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్, బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ రమేష్, మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి, మండల విద్యాధికారి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్య, సంక్షేమ మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో 13 లక్షల 50 వేల రూపాయల సమగ్ర శిక్ష అంచనా నిధులతో పాఠశాల అదనపు తరగతి గదులు నిర్మించడం జరిగిందని తెలిపారు. గదుల నిర్మాణ పనులను వేగవంతం చేసి విద్యా సంవత్సరం ప్రారంభంలోగా పూర్తి చేసేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. విద్యా వ్యవస్థలో ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఉచిత పోలీస్ శిక్షణ కేంద్రంలో ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ..

జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.



ఆమనగల్ పట్టణ కేంద్రంలో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో..

ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డటాస్క్.సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి. సహకారంతోనిర్వహిస్తున్న ఉచిత పోలీస్ శిక్షణ కేంద్రంలో పోలీస్ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది,

ఈ కార్యక్రమంలో..

ఐక్యత ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు సుంకిరెడ్డి కృష్ణారెడ్డి .పాల్గొని అభ్యర్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు,

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..

"ప్రతిభ ఒక్క పట్టణాలకే పరిమితం కాదు, గ్రామీణ యువతలోనూ అపారమైన సామర్థ్యం ఉంది,సరైన మార్గదర్శకత్వం,అవకాశాలు లభిస్తే వారు కూడా ఉన్నత స్థానాలను అధిరోహించగలరు,

ఆ అవకాశాలను కల్పించాలనే సంకల్పంతోనే సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి. ఈ ఉచిత పోలీస్ శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేశారు" అని అన్నారు,

"ఉద్యోగం సాధించడం అనేది కేవలం వ్యక్తిగత విజయం మాత్రమే కాదు,ఒక కుటుంబ భవిష్యత్తును మార్చే బాధ్యత కూడా, మీ తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తు పెట్టుకుని ప్రతి రోజు లక్ష్యంపై దృష్టి పెట్టాలి. మొబైల్ ఫోన్లు, కాలయాపనకు దూరంగా ఉండి క్రమశిక్షణతో సిద్ధమైతే విజయాన్ని ఎవరూ అడ్డుకోలేరు" అని అభ్యర్థులకు సూచించారు.

అలాగే, "ఆరు మండలాల్లో కొనసాగుతున్న ఈ ఉచిత పోలీస్ శిక్షణ కేంద్రాలు ఎందరో నిరుద్యోగ యువతకు ఆశాకిరణంగా మారాయి, ఆర్థిక ఇబ్బందులు ఎవరి కలలకు అడ్డంకి కాకూడదనే ఉద్దేశంతో శిక్షణతో పాటు స్టడీ మెటీరియల్‌ను కూడా ఉచితంగా అందిస్తున్నాం,ఈ అవకాశాన్ని ప్రతి అభ్యర్థి సద్వినియోగం చేసుకుని ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి సమాజానికి ఆదర్శంగా నిలవాలి" అని పేర్కొన్నారు,

విద్యార్థులు మాట్లాడుతూ..

"గ్రామీణ ప్రాంతాలకు చెందిన నిరుద్యోగ యువతకు ఉచితంగా పోలీస్ శిక్షణతో పాటు స్టడీ మెటీరియల్ అందించడం ఎంతో అభినందనీయమైన విషయం,ఆర్థిక పరిస్థితుల కారణంగా కోచింగ్ తీసుకోలేని ఎంతోమందికి ఈ శిక్షణ కేంద్రాలు గొప్ప అవకాశంగా మారాయి, మా భవిష్యత్తు కోసం ఆలోచించి, ఉద్యోగ సాధన దిశగా మాకు అండగా నిలుస్తున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి. హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం,ఆయన అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకుని కష్టపడి చదివి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి ఆయన నమ్మకాన్ని నిలబెడతాం" అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో..

ఐక్యత ఫౌండేషన్ సభ్యులు నరేందర్ రెడ్డి,రచ్చ శ్రీరాములు,నరేందర్ గౌడ్,భాస్కర్,కృష్ణ, మరియు అధ్యాపకులు,అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు..

# కోతులనడుమ అండర్‌పాస్ నిర్మాణంతో ప్రజలకు ఇబ్బందులు

**•గోపాలపూర్, దండేపల్లి గ్రామాలకు దారి కల్పించాలని స్థానికుల డిమాండ్**

ఎల్కతుర్తి, జూన్ 12(జనసముద్రం)



హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం కోతులనడుమ గ్రామం వద్ద జాతీయ రహదారి-563 (ఎన్ హెచ్-563) విస్తరణ పనుల్లో భాగంగా నిర్మించిన అండర్‌పాస్ బ్రిడ్జ్ కారణంగా స్థానిక ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.అండర్‌పాస్ నిర్మాణంలో సరైన ప్రణాళిక లేకపోవడంతో గోపాలపూర్, దండేపల్లి గ్రామాలకు వెళ్లే ప్రయాణికులకు అనుసంధాన దారి లేకుండా పోయిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.హుజురాబాద్ వైపు నుంచి వచ్చే ప్రజలు గోపాలపూర్ గ్రామానికి చేరుకోవాలన్నా, హనుమకొండ వైపు నుంచి వచ్చే ప్రయాణికులు గోపాలపూర్, దండేపల్లి గ్రామాలకు వెళ్లాలన్నా సరైన అప్రోచ్ రోడ్లు ఏర్పాటు చేయలేదని వారు పేర్కొన్నారు. దీంతో రైతులు, విద్యార్థులు, ఉద్యోగులు, అత్యవసర సేవల వాహనాలు నిత్యం ఇబ్బందులు పడుతున్నాయని తెలిపారు.దారి లేకపోవడంతో కొందరు వాహనదారులు రాంగ్‌రూట్‌లో ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ఇది ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు.స్థానిక అవసరాలను పరిగణనలోకి తీసుకోకుండా అండర్‌పాస్ నిర్మాణం చేపట్టడం వల్ల ఈ సమస్య తలెత్తిందని వారు విమర్శించారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ, జాతీయ రహదారి అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి కోతులనడుమ అండర్‌పాస్ వద్ద హుజురాబాద్--గోపాలపూర్, హనుమకొండ--గోపాలపూర్, దండేపల్లి గ్రామాలకు సులభంగా రాకపోకలు సాగించేలా తగిన దారి సౌకర్యాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.సమస్యను తక్షణమే పరిష్కరించకపోతే రాబోయే రోజుల్లో జాతీయ రహదారిపై ఆందోళనలు చేపడతామని స్థానిక ప్రజలు హెచ్చరించారు.

# నూతన ఆర్‌ఎం లక్ష్మీ ధర్మకు మర్యాదపూర్వక సత్కారం

**•శుభాకాంక్షలు తెలిపిన ముస్లిం మైనారిటీ, ఎస్సీ-ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు**

హైదరాబాద్ 12 జూన్ (జనసముద్రం న్యూస్):




టీజీఎస్ఆర్టీసీ కూకట్‌పల్లి రీజినల్ మేనేజర్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన లక్ష్మీ ధర్మను శుక్రవారం పలువురు వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు.రాణిగంజ్ బస్ డిపోకు చెందిన ముస్లిం మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ రషీద్, ఎస్సీ-ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు ఎన్. శ్రీను, కిషన్ తదితరులు ఆమెను కలిసి శాలువా కప్పి, పూలదండతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, లక్ష్మీ ధర్మ నాయకత్వంలో కూకట్‌పల్లి రీజియన్ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడంతో పాటు ఉద్యోగుల సంక్షేమానికి కూడా ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.

అనంతరం లక్ష్మీ ధర్మ మాట్లాడుతూ, తనపై ఉంచిన నమ్మకానికి అనుగుణంగా విధులు నిర్వహిస్తానని, ప్రయాణికుల సౌకర్యాలు మరియు సంస్థ అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు. తనను కలిసి శుభాకాంక్షలు తెలిపిన సంఘాల ప్రతినిధులకు ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు.

# డాక్టర్ వివేక్ జన్మదిన సందర్భంగా మొక్కలు నాటిన ప్రజా హృదయం........





**•ప్రకృతి ప్రేమికుడు దైద వెంకన్న...**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూన్ 12

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ప్రజా హృదయం స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు హరిత మిత్ర అవార్డు గ్రహీత. దైద వెంకన్న ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాల ఇందిరా నగర్ లో శుక్రవారం డి ఎస్ ఎఫ్ ఐ జాతీయ అధ్యక్షులు డాక్టర్ వివేక్ పుట్టిన రోజు సందర్భంగా 50 మొక్కలు నాటరు. అనంతరం పర్యావరణ పరిరక్షణకు సంబందించిన ప్లే కార్డులు పట్టుకొని నినాదలు చేశారు.ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ....... రోజుకు పెరిగి పోతున్నా కాలుష్యన్ని. నీవరించాలి అంటే విరివిరి మొక్కలు నాటలని అన్నారు మీరు కూడా మీ పుట్టిన రోజు. పెళ్లి రోజు. అమ్మ నాన్నల జ్ఞాపకర్థంల సందర్భంగా మొక్కలు నాటి వాటిని వృక్షాలు అయేంత వరకు సంరక్షించాలని తెలుపుతూ పర్యావరణపై నిరంతరంవిద్యార్థిని విద్యార్థులకు.ప్రజలకు అవగాహనా కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు. డి ఎస్ ఎఫ్ ఐ అభిమానులు. హరిత మిత్ర జాతీయ ఆవార్డు గ్రహీత దైద హర్షిత్ తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో పూర్తి స్థాయి ఏర్పాట్లు,





**•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 12, 2026:

ఈ నెల 13వ తేదీన మంచిర్యాల జిల్లాలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పర్యటన నేపథ్యంలో పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని గూడెం శ్రీసత్యనారాయణ స్వామి ఆలయాన్ని మంచిర్యాల డి.సి.పి. ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు, మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, గిరిజన సహకార అభివృద్ధి సంస్థ చైర్మన్ కొట్నాక తిరుపతి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, దండేపల్లి మండల తహసిల్దార్ రోహిత్ దేశ్ పాండే, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్, లక్సెట్టిపేట మున్సిపల్ కమిషనర్ విజయ్, ఆలయ ఈ.ఓ. శ్రీనివాస్ లతో కలిసి సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఈ నెల 13వ తేదీన ఉదయం మంచిర్యాల జిల్లాలోని దండేపల్లి మండలం శ్రీ గూడెం సత్యనారాయణ స్వామి ఆలయం పునర్నిర్మాణం, మినీ లిఫ్ట్ ఇరిగేషన్ పథకానికి శంకుస్థాపన చేస్తారని తెలిపారు. మంచిర్యాల పట్టణంలోని పద్మనాయక ఫంక్షన్ హాల్ లో సింగరేణిలో వైద్య పరంగా విధులు నిర్వహించలేని ఉద్యోగుల కుటుంబ సభ్యులకు నియామక పత్రాలు అందజేస్తారని, సాయంత్రం శ్రీరాంపూర్ ఏరియాలో ఓపెన్ కాస్ట్ గనులను పరిశీలిస్తారని, అనంతరం మంచిర్యాల పట్టణంలో శ్రీ విశ్వనాథ ఆలయ పునర్నిర్మాణానికి భూమి పూజ చేస్తారని తెలిపారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పర్యటన విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. మంచిర్యాల పట్టణంలోని వేంపల్లి ప్రాంతంలో గల పద్మావతి ఫంక్షన్ హాల్ లో ఏర్పాట్లను డి.సి.పి.,ఎ. భాస్కర్, మంచిర్యాల శాసనసభ్యులు, ప్రేమ్ సాగర్ రావు, ఎ.సి.పి. ప్రకాష్ లతో కలిసి పరిశీలించారు. తదనంతరం మంచిర్యాల పట్టణంలోని కాలేజ్ రోడ్డులో గల పద్మనాయక ఫంక్షన్ హాల్ ను సింగరేణి సంస్థ శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ తో కలిసి సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# బాలకార్మిక వ్యవస్థకు వ్యతిరేకంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ షేర్ ఎన్జీవో ఆధ్వర్యంలో అవగాహనా ర్యాలీ

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూన్ 12



మహబూబాబాద్ అంబేద్కర్ సెంటర్ లో ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ మరియు షేర్ ఎన్జీవో సంయుక్తంగా మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. కోర్టు ప్రాంగణం నుండి మొదలుపెట్టి తొర్రూర్ బస్టాండ్ మరియు తహసీల్దార్ కార్యాలయం మీదుగా తిరిగి కోర్ట్ వరకు ర్యాలీ నిర్వహించారు. "బాలలు బడికి- పెద్దలు పనికి", " పలుగు పారా వద్దు- పలక బలపం ముద్దు" వంటి నినాదాలుతో ప్రజలను చైతన్య పరిచారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ శ్రీమతి నాగవాణి మాట్లాడుతూ.. స్వర్గం బాల్యంలోనే ఉంది అనే కవులు రచయితల పోలికిలను బాల కార్మిక వ్యవస్థ నిర్మూలించడం ద్వారా నిజం చేయడానికి అందరూ కృషి చేయాలన్నారు.

ప్రభుత్వం ఉచిత విద్యను అందిస్తున్నా హోటళ్లలోనో, ఇటుక బట్టీల్లోనో, ఇళ్లల్లోనో ఇంకా పిల్లలు మగ్గిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ న్యాయవాది చెన్న మల్లారెడ్డి మాట్లాడుతూ.. బాలకార్మిక నిషేధ చట్టం ప్రకారం 14 ఏళ్ల లోపు పిల్లలతో ఎలాంటి పనులు చేయించినా అది నేరమని, అలా చేసిన వారికి జైలు శిక్షతో పాటు భారీ జరిమానా కూడా పడుతుందన్నారు. ప్రభుత్వ యంత్రాంగం న్యాయ సేవల సంస్థ మరియు ఎన్జీవోల అందరి సమన్వయమే ఈ వ్యవస్థను పూర్తిగా నిర్మూలించగలదన్నారు . ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ క్రాంతి కుమార్, టౌన్ సిఐ,ఎస్ఐలు, డోర్నకల్ సిడిపిఓ శ్రీలక్ష్మి, జే ఆర్ సి కోఆర్డినేటర్ శ్రీకాంత్ రెడ్డి, సఖి వన్ స్టాప్ సెంటర్ అడ్మినిస్ట్రేటర్ శ్రీమతి శ్రావణి, షేర్ ఎన్జీవో ప్రతినిధులు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ పారాలిగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు పెంచాలి, బాల కార్మికుల నిర్మూలనకు చర్యలు తీసుకోవాలి,



**జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్**

మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూన్ 12

మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, స్త్రీ శిశు సంక్షేమ, ఇంటర్మీడియట్ విద్యా శాఖ లపై సమీక్ష సమావేశం నిర్వహించారు,

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతీ అంగన్వాడి ప్రాజెక్ట్ లు, అంగన్వాడి కేంద్రాలలో చదువుతున్న పిల్లల వివరాలు ఖాళీగా ఉన్న పోస్టుల సంఖ్య పూర్తి సమచారం సిద్ధం చేయాలని, వచ్చే విద్యా సంవత్సరంలో 3 సం లోపు పిల్లల అడ్మిషన్లు పెంచాలని, వారికి రుచికరమైన ఆహారం అందించాలని తెలిపారు,

పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని, విద్యార్థులు వివరాలు సేకరించి సంబంధిత స్తానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీలలో చేర్పించి అడ్మిషన్లు పెంచాలని సూచించారు, ఇంటర్మీడియట్ పిల్లల విద్యా సామర్ధ్యాలు పెంచేందుకు ప్రతీ మాసం స్లిప్ టెస్టులు నిర్వహించాలని, కాలేజ్ లో మైనర్ రిపేర్లు ఉంటే వెంటనే చేయాలని, భవనాలు స్థితిగతులను పరిశీలించాలని, నూతన భవనాలు మరిన్ని అదనపు తరగతి గదులు ఏవైనా మరమ్మతులకోసం ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపాలని సూచించారు,

వసతి గృహాల నిర్వహణ విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు,

రవాణా సౌకర్యం నిమిత్తం వివరాలు సేకరించి బస్ ల సమయపాలన ప్రకారం జిల్లాలో ఏర్పాట్లు చేయాలని, కాలేజ్ కి వచ్చి తరగతులకు గైహాజరైన వారి వివరాలను నమోదు చేసుకోవాలని, డ్రగ్స్, మాదక ద్రవ్యాలు బారిన పడకుండా గమనిస్తూ ఉండాలని సూచించారు,

జిల్లాలోని (10 ) ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రికార్డుల నిర్వహణ ప్రిన్సిపల్ లో లెక్చరర్స్ విద్యార్థిని విద్యార్థుల యొక్క హాజరు శాతం పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు,

ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి మదర్, కళాశాల ప్రిన్సిపల్స్ పాల్గొన్నారు.

# అర్చకులకు శుభవార్త -- రిటైర్మెంట్ గ్రాట్యూటీ రూ.12 లక్షలకు పెంపు

- ధూపదీప నైవేద్య అర్చకుల కుటుంబాలకు రూ.4 లక్షల ఆర్థిక సాయం
- అర్చకుల పోరాటానికి ఫలితం -- సర్క్యులర్ విడుదల చేసిన మంత్రి కొండా సురేఖ
- దేవాలయ ఉద్యోగులకు ఊరట -- సంక్షేమ పథకాల విస్తరణ
- 25 మంది ఈవోలకు పదోన్నతులు -- పత్రాలు అందజేసిన మంత్రి
- ఆలయాల్లో అవినీతిని సహించం: మంత్రి కొండా సురేఖ
- ఆలయాల అభివృద్ధికి అధికారులు, అర్చకులు కలిసి పనిచేయాలి
- అర్చకుల సంక్షేమంపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి



**ఎల్కతుర్తి, జూన్ 12(జనసముద్రం)**

తెలంగాణ రాష్ట్రంలోని అర్చకులు, దేవాలయ ఉద్యోగుల దీర్ఘకాలిక పోరాట ఫలితంగా అర్చక సంక్షేమానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటి వరకు అర్చకులకు రిటైర్మెంట్ అనంతరం అర్చక వెల్ఫేర్ ట్రస్ట్ ద్వారా అందజేస్తున్న రూ. 8 లక్షల గ్రాట్యూటీని రూ. 12 లక్షలకు పెంచుతూ దేవాదాయ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, దేవాదాయ శాఖ కమిషనర్ ఎం. హనుమంతరావు అర్చక సంఘాల ప్రతినిధులతో సమావేశమై ఈ మేరకు సర్క్యులర్‌ను విడుదల చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు అర్చకుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. 2026 ఏప్రిల్ నెల నుంచి పదవీ విరమణ పొందిన అర్చకులకు రూ. 12 లక్షల గ్రాట్యూటీ చెల్లించనున్నట్లు అధికారులు వెల్లడించారు. అదేవిధంగా ధూపదీప నైవేద్య అర్చకులు ఆకస్మికంగా లేదా సహజ మరణం చెందిన పక్షంలో వారి కుటుంబ సభ్యులకు రూ. 4 లక్షల ఆర్థిక సహాయం అందించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సచివాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో అర్చక ఉద్యోగ జేఏసీ చైర్మన్ గంగు ఉపేందర్ శర్మకు మంత్రి కొండా సురేఖ, కమిషనర్ హనుమంతరావు సర్క్యులర్ ప్రతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ పరాశరం రవీంద్రాచారి, దేవాలయ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కాందూరి కృష్ణమాచారి, అర్చక సమైక్య అధ్యక్షుడు పెన్నా మోహన్ శర్మ, ధూపదీప నైవేద్య అర్చక సంఘం అధ్యక్షుడు దౌలతాబాద్ వాసుదేవ శర్మ, డీవీఆర్ శర్మ, అర్చక వెల్ఫేర్ బోర్డు సభ్యుడు జక్కాపురం నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు. అదే కార్యక్రమంలో 25 మంది రెండో గ్రేడ్ ఎగ్జిక్యూటివ్ అధికారులకు మొదటి గ్రేడ్ ఎగ్జిక్యూటివ్ అధికారులుగా పదోన్నతి పత్రాలను మంత్రి అందజేశారు. ఆలయాల్లో పరిశుభ్రత, పచ్చదనం, భక్తులకు మెరుగైన సేవలు అందేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. ఆలయాల అభివృద్ధికి అర్చకులు, అధికారులు సమన్వయంతో పనిచేసి ఆదాయ వనరులు పెంచాలని ఆమె పేర్కొన్నారు. దేవాలయాల్లో అవినీతిని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని, భక్తుల మనోభావాలకు విఘాతం కలిగించే చర్యలపై కఠినంగా వ్యవహరిస్తామని మంత్రి హెచ్చరించారు. ఆలయ సంప్రదాయాలను పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని పేర్కొన్నారు. అలాగే కేబినెట్ ఆమోదించిన 196 పోస్టుల భర్తీ ప్రక్రియలో భాగంగా మరో 170 పోస్టులను సెకండ్, థర్డ్ గ్రేడ్ ఎగ్జిక్యూటివ్ అధికారులుగా గుర్తించి పదోన్నతులు కల్పించే ప్రక్రియ ప్రారంభమైందని మంత్రి వెల్లడించారు. ఈ నిర్ణయాలతో రాష్ట్రంలోని అర్చకులు, దేవాలయ ఉద్యోగుల్లో ఆనందం వ్యక్తమవుతోంది.

# ఐదో షెడ్యూల్డ్ లో భూబదాలయింపు నిషేధ చట్టాలను నిర్వీర్యం చేయవద్దు:భారత్ ఆదివాసీ పార్టీ, ఆదివాసీ జెఏసి



**జిల్లా ఇంచార్జి జనసముద్రం న్యూస్ తేది జూన్ 12అల్లూరి జిల్లా పాడేరు**

ఐదో షెడ్యూల్డ్, భూబదాలయింపు నిషేధ చట్టాలైనా 1917,1/59,1/70 లను నిర్వీర్యం చేయవద్దని అల్లూరి సీతారామరాజు జిల్లా జాయింట్ కలెక్టర్ ని భారత్ ఆదివాసీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మరియు ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జెఏసి రాష్ట్ర వైస్ చైర్మన్ మొట్టడం రాజబాబు, ఆదివాసీ జెఏసి జిల్లా చైర్మన్ రామరావుదొర, జెఏసి జిల్లా మహిళా కార్యదర్శి శ్యామల వరలక్ష్మి కోరారు. కొయ్యూరు మండలంలో గల ఆడాకుల, ఆర్ కొత్తూరు గ్రామాలు సంపూర్ణంగా ఐదో షెడ్యూల్ భూభాగంలో గల ఏజెన్సీ గ్రామాలు. ఆ గ్రామాలలో నివాసం ఉంటున్న గిరిజనేతరులు తాము సాగు చేసుకొంటున్న భూములను వెబ్ ల్యాండ్ లో పెట్టి,పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలని గత కొంత కాలంగా కోరడం విదితమే. ఐదో షెడ్యూల్డ్ భూబాగంలో ఆదివాసీలకు తప్పా ఇతరులకు ఎటువంటి హక్కులు లేవు, అఖరికీ మైదాన ప్రాంత గిరిజనులకు కూడా ఈ ఐదో షెడ్యూల్డ్ ప్రాంతంలో ఎటువంటి హక్కులు లేవు. కానీ ఆడాకుల, ఆర్.కొత్తూరు గ్రామాలలో నివాసం ఉంటున్న గిరిజనేతరులు ఉమ్మడి విశాఖపట్నం జిల్లా నుండి కొత్తగా ఏర్పడిన అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్లు మారి కొత్త కలెక్టర్ వచ్చినప్పుడల్లా మేం సాగుచేసుకొంటున్న భూములకు పట్టాలు ఇవ్వాలని కోరడం, ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జెఏసి కల్పించుకొని ఈ ప్రాంతం ఐదో షెడ్యూల్డ్ ప్రాంతం, ఇక్కడ గిరిజనేతరులకు భూమి పైనా ఎటువంటి హక్కులు లేవని చెప్పడం జరుగుతుంది. దాంతో జిల్లా కలెక్టర్లు వెనక్కి తగ్గడం జరుగుతుంది. ఐదో షెడ్యూల్డ్,భూబదాలయింపు నిషేధ చట్టాలు 1917,1/59,1/70 మరియు ఐదో షెడ్యూల్ ల గురించి జిల్లా మాజీ కలెక్టర్ దినేష్ కుమార్ కు పూర్తిగా వివరించాం. దాంతో ఆయన కూడా వెనక్కి తగ్గారు. దినేష్ కుమార్ బదిలీపై వెళ్ళగా ఆయన స్థానంలో వచ్చిన కొత్త కలెక్టర్ ని ఆడాకుల, ఆర్ కొత్తూరు గ్రామాల గిరిజనేతరులు కలిసి తమ భూములను వెబ్ ల్యాండ్ లో పెట్టి, పట్టాలివ్వలని గ్రీవెన్స్ లో కోరారు. గతంలో చాలామంది ఐఏఎస్ అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఆడాకుల, ఆర్ కొత్తూరు గ్రామాల గిరిజనేతరులు వినతిపత్రాల ద్వారా తమ భూములకు పట్టాలివ్వాలని కోరారు, కానీ ఐదో షెడ్యూల్ ప్రాంతంలో గిరిజనేతరులకు పట్టాలివ్వడానికి వీలు కుదరదని వెబ్ ల్యాండ్ పెట్టలేదు, పట్టాలివ్వలేదు. ఈ ప్రాంతం ఐదో షెడ్యూల్డ్ ప్రాంతం. భూబదాలలయింపు నిషేధ చట్టాలకు లోబడి ఉందని, చట్టాలను గౌరవించి గతంలో అధికారులు వెబ్ ల్యాండ్ లో పెట్టలేదు, పట్టాలివ్వలేదని, మీరు కూడా ఆదివాసీలకు రక్షణగా ఉండే భూబదాలయింపు నిషేధ చట్టాలను గౌరవించాలనగా మొత్తం పరిశీలిస్తామని సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో తామరసురేష్ కుమార్,పాటి చంద్రశేఖర్,కూడా వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి అండగా సర్పంచ్ అంబాల రాజు

- 50 కిలోల బియ్యం అందజేసి మానవత్వం చాటిన ప్రజాప్రతినిధి



**ఎల్కతుర్తి, జూన్ 12(జనసముద్రం)**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని ఇందిరానగర్ గ్రామానికి చెందిన సందెల విరయ్య ఇటీవల మృతి చెందగా, ఆయన కుటుంబాన్ని గ్రామ సర్పంచ్ అంబాల రాజు పరామర్శించారు. మృతుడి భార్య సందెల సౌందర్యకు కుటుంబ పోషణలో కొంత ఊరటనిచ్చేలా 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ అంబాల రాజు మాట్లాడుతూ, కష్టకాలంలో బాధిత కుటుంబాలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. గ్రామ ప్రజల సమస్యలు, అవసరాల పట్ల ఎప్పుడూ స్పందిస్తూ సహాయ సహకారాలు అందించేందుకు తాను సిద్ధంగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కడారి రాజరాం, సాత్తూరి ఐలయ్య, దాసరపు రాజమౌళి, నల్లగొండ శివప్రసాద్, బొంకూరి అనిల్, గొర్రె శ్రీనివాస్, కడారి రవీందర్, కోరే రవి తదితరులు పాల్గొన్నారు. గ్రామస్థులు సర్పంచ్ చేసిన సహాయాన్ని అభినందించారు.

# సీఎం రేవంత్ రెడ్డికి చిత్రపటాన్ని అందజేసిన సర్పంచ్ దేవేందర్ నాయక్..



**మహేశ్వరం, జూన్ 12, జనసముద్రం న్యూస్:**

సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటాన్ని గంగారం సర్పంచ్ మునావత్ దేవేందర్ నాయక్ ఫ్యూచర్ సిటీలో జరిగిన ఒక కార్యక్రమంలో సీఎం చిత్రపటాన్ని ఆయనకు అందజేశారు. గంగారం గ్రామాన్ని ఫ్యూచర్ సిటీలో కలిపినందుకు అయన సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మహేశ్వరానికి అతి దగ్గరలో ఉన్న ఈ ప్రాంతంలో ఫ్యూచర్ సిటీ ఏర్పాటయితే మహేశ్వరం ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుందని అయినా ఆశాభావం వ్యక్తపరిచారు. ఫ్యూచర్ సిటీలో జరిగిన బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటాన్ని సీఎంకు అందజేసినందుకు ఎంతో సంతోషంగా ఉందని సర్పంచ్ దేవేందర్ నాయక్ పేర్కొన్నారు.

# లక్కీరెడ్డిపల్లి నుండి మదన్మోహన్ ఆధ్వర్యంలో చలో తిరుపతి



**లక్కీరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జూన్ 12**

కూటమి ప్రభుత్వం ఏర్పడి విజవంతంగా 2సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రభుత్వం తిరుపతి లో భారీ బహిరంగ సభ కు భారీగా లక్కిరెడ్డిపల్లి నుంచి తెలుగుదేశం అధ్యక్షుడు యనమల మదన్మోహన్ ఆధ్వర్యంలో కార్యకర్తలు ప్రజలు భారీగా తిరుపతికి తరలి వెళ్లారు

ఈ కార్యక్రమంలోమండ్ల రామాంజనేయులు, బోనాల దాన, కావాలి ఆంజనేయులు, ఓబులేసు, వెంకటరమణ, రాజు, మల్లీ, తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# వ్యక్తి చనిపోయిన చివరికి గౌరవం లేదు.

- బతికినన్నాళ్ళు కష్టాలు ఇబ్బందులే..
- చనిపోయిన తర్వాత కూడా ఇబ్బందిలేఅవమానం.
- ఆరేళ్లుగా వినుతులు, కదలని అధికారులు.
- గతంలో ఉన్న స్థలం పీకేశారు, కొత్తది ఇవ్వలేదు.
- ఇదేనా ప్రజా పాలన.?
- కుందుర్పిలో అంతక్రియలకు స్థలం కరువు.
- ఇక్కడ ఖననంకు స్థలంలేక పోవడం దారుణం.
- ఆరడుగుల స్థలం కోసం ఆరువేల పోరాటాలుతో ఉద్యమిస్తాం
- సామాన్య పేద ప్రజల ఆవేదన.



**కుందుర్పి జూన్ 12, జనసముద్రం న్యూస్:**

ఇది చాలా బాధాకరమైన విషయం వ్యక్తి చనిపోయిన తర్వాత కూడా గౌరవంగా ఖనం చేసే స్థలం లేకపోతే ఇంకా దారుణం ఏముంటుంది. కుందుర్పి గ్రామంలో వ్యక్తులు చనిపోయినా చివరికి గౌరవం లేదు. ఈనేపథ్యంలో కుందుర్పిలో వ్యక్తి చివరిగా అంతక్రియలు నిర్వహణకు స్థలం కరువుని పేదల ఆవేదన వ్యక్తం చేశారు. కుందుర్పిలో మనిషి మృతి చెందితే ఖనం చేయడానికి కూడా స్థలం దొరకని దుస్థితి నెలకొంది. గత 6 ఏళ్లుగా పేదలు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. గతంలో ఉన్న స్థలాన్ని బంద్ చేసి పీకేశారు. కొత్త స్థలం ఇవ్వలేదు. ఇదేనా ప్రజా పాలన అని మేధావులు, విద్యార్థులు, పలువురు జర్నలిస్టులు పౌరులు సామాన్య ప్రజలు సూటిగా అధికారులను ప్రశ్నిస్తున్నారు. గ్రామంలో సరైన శ్మశాన వాటిక లేకపోవడంతో చనిపోయిన మృతదేహాలను ఖనం చేయడానికి పేదలు అష్టకష్టాలు పడుతున్నారు. సొంత ఊర్లో చోటు లేదు చివరికి వేరే ఊరిలో మృతి చెందిన శవాన్ని దహనం చేస్తున్న దుస్థితి నెలకొంది. అంటే పరిస్థితి ఏ స్థాయిలో వుందో ఇట్టే అవగతం అవుతుంది. చుట్టుపక్కల ఊర్లకు తీసుకెళ్లి ఖనం చేయాల్సి వస్తోందని స్థానికులు వాపోతున్నారు. భవిష్త్లో చివరికి వ్యక్తిని చనిపోయిన సొంత మట్టిలో కలిసే హక్కు లేకుండా పోతుంది అంటూ పౌరులు తీరుస్థాయిలో మండిపడుతున్నారు. తద్వారా అధికారుల నిర్లక్ష్యం పరాకాష్టకు చేరింది. గత ఆరేళ్ల అధికారులుకు వినుతులు ఇచ్చిన , పత్రికలలో వార్తలు ప్రచురితమైన స్పందన శూన్యంని పలువురు మహిళలు కన్నీటి పర్యావంతం చెందారు. ఈ వార్త కథనం చదివితేనే చదివేందుకే గుండె బరువెక్కుతుంది అనడంలో సందేహం లేదు . చనిపోయిన కొడుకును సొంత ఊర్లో పాత పెట్టలేని పరిస్థితి అంటే మాటల్లో చెప్పలేని బాధ. గతంలో గుమ్మటం శివాలయం వద్ద వున్న ఖననంచేసే స్థలంను బందు చేశారు. ఈ సమస్యపై పలుమార్లు తహశీల్దార్, శాసనసభ్యులు లకు వినతిపత్రాలు సమర్పించినా అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. "బతికినన్నాళ్లు ఇబ్బందులు, చనిపోయిన తర్వాత కూడా ఇబ్బందులే" అంటూ పేదలు కన్నీరు పెట్టుకుంటున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కుందుర్పిలో స్మశాన వాటికకు స్థలం కేటాయించి, ప్రహరీ ఏర్పాటు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరిస్తున్నారు. ఇలాగే సొంత ఊరిలో సొంత మట్టిలో నొప్పి చనిపోతే కలిసే అప్పుడు కోల్పోవాల్సి వస్తుంది. ఏది ఏమైనా ఆరడుగుల స్థలం కోసం ఆరువేల పోరాటాలు చేసిన తమ సమస్య పరిష్కరించేలా ఉద్యమిస్తామని హెచ్చరించారు ప్రజలు.

# రాజ్యసభకు ఎన్నికైన విజయ్ కి ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు శుభాకాంక్షలు.



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూన్ 12 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

రాజ్యసభ సభ్యునిగా ఎన్నికైన చింతకాయల విజయ్ ని గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు శుక్రవారం కూటమి ప్రభుత్వం ఏర్పడి విజయవంతంగా రెండు సంవత్సరాల పూర్తి చేసుకున్న సందర్భంగా తిరుపతిలో భారీ బహిరంగ సభలో కలిసి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నా స్నేహితుడు విజయ్ కి లభించిన ఈ పదవి జిల్లా అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి ఎంతో దోహదపడుతుందని హర్షం వ్యక్తం చేశారు.

# ది లాస్ట్ బెంచ్ డైరీ సినిమా పోస్టర్ని ఆవిష్కరించిన ఎస్సై గోల్కొండ శోభ



**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జూన్ 12**

లక్కిరెడ్డిపల్లి సభా భవనం వద్ద యోగా ఆంధ్ర కార్యక్రమంలో లో ఎస్ ఐ గోల్కొండ శోభ చేతుల మీదుగా ద లాస్ట్ బెంచ్ డైరీ అనే సినిమా పోస్టర్ని రిలీజ్ చేయడం జరిగింది ఎస్సై శోభ మాట్లాడుతూ ఇలాంటి సినిమాలు పిల్లలు ఎలా ఉండాలో, విద్యార్థులు అలవాట్లకు లోను కాకూడదు, సమాజం పట్ల అవగాహన కలిగి ఉండడానికి దోహదపడతాయని తెలియజేశారు ఈ సినిమాలో ముఖ్య పాత్రధారి మన లక్కిరెడ్డిపల్లి మండలనికి చెందిన కొలిమి పకీరయ్య కావడం గమనార్హం అని ఇంకా మంచి మంచి సినిమాల్లో నటించి లక్కిరెడ్డిపల్లి మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆశిస్తున్నానని తెలిపారు ఎంఈఓ చక్రి నాయక్ లాస్ట్ బెంచ్ పిల్లలంటే చదువురానివారని ఒక అపోహ ఉందని ఆపోహని ఈ సినిమాలో చాలా చక్కగా వివరిస్తారని ఆశిస్తూ ఉన్నానని తెలిపారు కొలిమి పక్క వీరయ్య లక్కిరెడ్డిపల్లె మండల ప్రజలందరికీ సుపరిచితుడని ఆయన ఇంకా ఉన్నత స్థాయికి చేరుకోవాలని కొనియాడారు ఈ కార్యక్రమంలో సినిమా ముఖ్య పాత్రధారి కొలిమి పకీరయ్య లాస్ట్ బెంచ్ డైరీ ప్రొడ్యూసర్ , ఎంపీడీవో రెడ్డెయ్య,డిప్యూటీ ఎంపీడీవో ఉషారాణి, నాగేంద్ర ఎంఈఓ చక్రా నాయక్ సచివాలయం సిబ్బంది అంగన్వాడీ సిబ్బంది తదితరులుపాల్గొనడం జరిగింది

# 15న కూటమి రెండేళ్ల విజయోత్సవ సభ



**జిల్లా ఇంచార్జి జనసముద్రం న్యూస్ తేది జూన్ 12**

అల్లూరి జిల్లా పాడేరు

కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్ల విజయవంతంగా పూర్తి చేసుకున్న శుభ సందర్భంలో ఈ నెల 15వ తేదీన అనగా సోమవారం ఉదయం 10 గంటలకు కుమ్మరిపుట్టులోని జిల్లా కలెక్టర్ కార్యాలయం పక్కన శంకరన్ ఆడిటోరియంలో భారీ విజయోత్సవ సభ నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ఐదు మండలాల కూటమి నాయకులు, రాష్ట్రంలో వివిధ హోదాల్లో ఉన్న కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్స్,ౣౣ చైర్మన్లు వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, ఐదు మండలాల టి.డి.పి. మండల పార్టీ అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ, జనసేన, క్లస్టర్ ఇంచార్జీలు, యూనిట్, ఇంచార్జీలు, బూత్ కమిటీలు, గ్రామ కమిటీలు,

ఎంపీపీలు, మాజీ ఎంపీపీలు, జడ్పిటిసిలు, మాజీ జడ్పిటిసిలు, ఎంపిటిసిలు, మాజీ సర్పంచ్ లు, మాజీ వార్డ్ సభ్యులు, తెలుగుదేశం, భారతీయ జనతా పార్టీ, జనసేన కుటుంబ సభ్యులు అత్యధిక సంఖ్యలో హాజరు కావాలని కోరుతున్నాము.

## చిన్నకొత్తపల్లి పాఠశాల అప్‌గ్రేడ్‌పై విద్యార్థులతల్లిదండ్రుల ధర్నా

**డీఈఓ హామీతో ఆందోళన విరమణ**

**సోమవారం నాటికి ప్రాథమికోన్నత పాఠశాలగా మార్పు ప్రక్రియ పూర్తి చేస్తామని భరోసా**





**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, జూన్ 12:**

పాఠశాలల హేతుబద్ధీకరణలో భాగంగా గత విద్యా సంవత్సరంలో ప్రాథమికోన్నత పాఠశాలను ప్రాథమిక పాఠశాలగా మార్చిన నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకుని, చిన్నకొత్తపల్లి పాఠశాలను తిరిగి ప్రాథమికోన్నత పాఠశాలగా అప్‌గ్రేడ్ చేయాలని కోరుతూ విద్యార్థుల తల్లిదండ్రులు గురువారం ఉదయం పాఠశాల ఆవరణలో ధర్నా నిర్వహించారు. డీఈఓ గతంలో ఇచ్చిన హామీ అమలు కాకపోవడంతో గ్రామస్తులు, తల్లిదండ్రులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

వివరాల్లోకి వెళితే, 2025--26 విద్యా సంవత్సరానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పాఠశాలల హేతుబద్ధీకరణలో భాగంగా చిన్నకొత్తపల్లి ప్రాథమికోన్నత పాఠశాలను ప్రాథమిక పాఠశాలగా మార్చారు. ఈ నిర్ణయంపై గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ 2025 జూన్ 17న భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఆ సమయంలో జిల్లా విద్యాశాఖ అధికారి షంషుద్దీన్ పాఠశాలను సందర్శించి, గ్రామ ప్రజల అభ్యర్థనను పరిగణనలోకి తీసుకుని పాఠశాలను తిరిగి ప్రాథమికోన్నత పాఠశాలగా మారుస్తామని, చిన్నకొత్తపల్లి పాఠశాలను వ్యక్తిగతంగా దత్తత తీసుకుని అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అయితే 2025--26 విద్యా సంవత్సరం ముగిసి, 2026--27 విద్యా సంవత్సరం ప్రారంభమైనప్పటికీ పాఠశాల హోదాలో ఎలాంటి మార్పు జరగకపోవడంతో తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలోని విద్యార్థులు సమీప ప్రాంతాలకు వెళ్లి చదువుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ముఖ్యంగా బాలికలు, చిన్నారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు ఇచ్చిన హామీలు కేవలం మాటలకే పరిమితమయ్యాయని ఆరోపిస్తూ పాఠశాల వద్ద ధర్నాకు దిగారు.

సమాచారం అందుకున్న ఒంటిమిట్ట మండల విద్యాశాఖ అధికారి బ్రహ్మయ్య వెంటనే పాఠశాల వద్దకు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి షంషుద్దీన్‌తో ఫోన్‌లో మాట్లాడి తల్లిదండ్రుల ఆందోళనను వివరించారు. దీనికి స్పందించిన డీఈఓ, చిన్నకొత్తపల్లి పాఠశాలను తిరిగి ప్రాథమికోన్నత పాఠశాలగా మార్చేందుకు అవసరమైన అన్ని ప్రతిపాదనలు, పరిపాలనా చర్యలు ఇప్పటికే పూర్తి చేశామని, ప్రస్తుతం తుది ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. సోమవారం నాటికి ఈ ప్రక్రియ పూర్తవుతుందని, అధికారిక ఉత్తర్వులు వెలువడే అవకాశముందని హామీ ఇచ్చారు.

డీఈఓ స్పష్టమైన భరోసా ఇవ్వడంతో తల్లిదండ్రులు, గ్రామస్తులు తమ ఆందోళనను విరమించారు. హామీ మేరకు చర్యలు తీసుకోకపోతే మరింత ఉధృతంగా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.

ఈ సందర్భంగా పలువురు గ్రామ పెద్దలు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో విద్యా సౌకర్యాలను తగ్గించడం వల్ల విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతింటుందని పేర్కొన్నారు. విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు కొత్తపల్లి బొబ్బిలి రాయుడు, సుబ్బరాయుడు, భాస్కర్, విజయరామయ్య, అశోక్, మధు, పాఠశాల చైర్మన్ చైతన్య, సుబ్బయ్య, వెంకటసుబ్బయ్య, అనూష, గౌతమి, జయలక్ష్మి, రాణి, గౌరీతో పాటు పెద్ద సంఖ్యలో మహిళలు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బీఎల్ఓలు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలి : ఆర్డీవో ఆర్. శివరాముడు





**తూర్పుగోదావరి/ సీతానగరం/ జూన్ 12/ జనసముద్రం న్యూస్ :**

భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపడుతున్న ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో బూత్ లెవల్ అధికారుల పాత్ర అత్యంత కీలకమని రాజమహేంద్రవరం రెవెన్యూ డివిజనల్ అధికారి ఆర్. శివరాముడు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు నిర్వహించిన బూత్ లెవల్ అధికారులకు నిర్వహించిన ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ శిక్షణ కార్యక్రమాలకు ఆయన హాజరై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో శివ రాముడు మాట్లాడుతూ, ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలను క్షేత్రస్థాయిలో ఖచ్చితంగా అమలు చేయాలని సూచించారు. ప్రతి ఇంటిని సందర్శించి అర్హులైన ఓటర్ల వివరాలను సేకరించడం, కొత్త ఓటర్ల నమోదుకు అవసరమైన చర్యలు తీసుకోవడం, మరణించిన వారు, ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా మారిన వారి వివరాలను సక్రమంగా నమోదు చేయడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఓటరు జాబితా పరిశుభ్రత, పారదర్శకత, ఖచ్చితత్వం కోసం బీఎల్ఓలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. ఇంటింటి సర్వే సమయంలో ప్రజలకు ఎన్నికల సంఘం మార్గదర్శకాలపై అవగాహన కల్పిస్తూ, అవసరమైన దరఖాస్తుల స్వీకరణ, ధృవీకరణ ప్రక్రియలను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. ఓటరు జాబితాలో ప్రతి అర్హ పౌరుడి పేరు నమోదు కావడం ప్రజాస్వామ్య బలోపేతానికి దోహదపడుతుందని, అందువల్ల విధుల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా పనిచేయాలని ఆర్డీవో స్పష్టం చేశారు. శిక్షణలో వివరించిన అంశాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేసి ఎన్నికల ప్రక్రియకు సహకరించాలని కోరారు. ఈ శిక్షణ కార్యక్రమంలో తహసీల్దార్ అంకం శ్రీనివాస్,ఎన్నికల విభాగం అధికారులు, సూపర్‌వైజర్లు, బూత్ లెవల్ అధికారులు మరియు ఇతర రెవెన్యూ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## మదనపల్లిలో వెన్నుపోటుకు రెండు ఏండ్లు కార్యక్రమం సూపర్ సక్సెస్-వైస్సార్సీపీ

**కూటమి రెండేళ్ళ పాలనలో భూ కబ్జాలు, అత్యాచారాలు తప్ప సూపర్ సిక్స్.. సూపర్ ఫ్లాప్...**

**పోలవరం, అమరావతి తప్ప రాష్ట్రాభివృద్ధి లేదు ....**

**మదనపల్లె వైస్సార్సీపీ ఇన్ చార్జ్ నిస్సార్ అహమ్మద్ విమర్శలు....**

**మదనపల్లెలో మిషన్ కాంపౌండ్ నుంచి చిత్తూరు బస్టాండు సర్కిల్ వరకు భారీ ర్యాలీ....**






**జనసముద్రం న్యూస్, మదనపల్లి, జూన్ 11:-**

కూటమి రెండేళ్ళ పాలన కేవలం అమరావతి, పోలవరం వరకు మాత్రమే పరిమితం అయిందని, సూపర్ సిక్స్ హామీలు సూపర్ ఫ్లాప్, రెండేళ్ళ కూటమి పాలన పోగ్రెస్ రిపోర్ట్ అట్టర్ ఫ్లాప్ అని మదనపల్లె వైస్సార్సీపీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ విమర్శలు గుప్పించారు. రాష్ట్ర వైస్సార్సీపీ అధిష్టానం పిలుపు మేరకు నిస్సార్ అహమ్మద్ ఆధ్వర్యంలో శుక్రవారం మదనపల్లె మిషన్ కాంపౌండ్ నుంచి చిత్తూరు బస్టాండు సర్కిల్ వరకు వెన్నుపోటుకు రెండేళ్ళు అంటూ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే దేశయ్ తిప్పారెడ్డి, సీనియర్ నాయకులు ఎన్ .శ్రీనాథరెడ్డి, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ మనుజా, మాజీ కౌన్సిలర్లు హాజరైనారు. కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా చిత్తూరు బస్టాండు సర్కిల్ వద్ద నిస్సార్ అహమ్మద్ మీడియాతో మాట్లాడారు. కూటమి రెండేళ్ళ పాలనపై వైస్సార్సీపీ అధిష్టానం పిలుపు మేరకు చంద్రబాబునాయుడు వెన్నుపోటు పాలనకు రెండేళ్ళు, జూన్ 4 నుంచి 12 వరకు చేపట్టే నిరసన కార్యక్రమాలు నియోజకవర్గంలో సక్సెస్ అయ్యాయని వివరించారు. రాష్ట్రంలో కూటమి అధికారం చేపట్టిన రెండేళ్ళలో భూ కబ్జాలు, అత్యాచారాలు పెట్రెగిపోయాయని ఆరోపించారు. సూపర్ సిక్స్ హామీలలో ఇచ్చిన ఆడబిడ్డల నిధి, నిరుద్యోగ బృతి అమలు చేయలేదని, రెండేళ్ళుగా ఇచ్చిన హామీ అమలు చేయక మోసం చేశారని విమర్శలు గుప్పించారు. బిఆర్ నాయడు లాంటి వ్యక్తులు టిటిడి చైర్మన్ గా వుండటం దురదృష్టకరం అన్నారు. రాష్ట్రంలో ఎటూ చూసిన కల్తీ మద్యం, బెల్టుషాపులు రాజ్యమేలుతున్నాయి, రాష్ట్రాన్ని మద్యాంధ్రాప్రదేశ్ గా మార్చేశారని విమర్శలు గుప్పించారు. పేద విద్యార్థులకు ప్రయోజనం చేకూరుతుందనే గొప్ప లక్ష్యంతో జగన్మోహన్ రెడ్డి 17 మెడికల్ కాలేజీలు తీసుకు వచ్చారని, వాటిని కూటమి ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని ఆరోపించారు. పిపిపి విధానంలో అమలు చేసి సొంత వారికి లబ్ది చేకుర్చాలని సిఎం చంద్రబాబునాయుడు చూస్తున్నారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అవినీతి, అక్రమాలు ప్రశిస్తే కేసులు పెట్టి వేదిస్తున్నారని ఆరోపించారు. మామిడి రైతాంగానికి గిట్టుబాటు ధర లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ప్రజలు సంతోషంగా ఉన్నారని, మళ్ళీ జగన్మోహన్ రెడ్డి పాలన రావాలని ప్రజలు బలంగా కోరుకున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం నిస్సిగ్గుగా అబద్ధాలతో డైవర్షన్ రాజకీయాలకు దిగుతోందని ఆరోపించారు. మెగా డిఎస్సీ దగా డిఎస్సీ అయిందని ఎద్దేవా చేశారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్లలో ఒక్క కొత్త పెన్షన్ కూడా ఇచ్చింది లేదు.. కానీ తీసేసిన పెన్షన్లు సుమారు 6 లక్షలు పైగా ఉన్నాయని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు 50 ఏళ్లకే ఇస్తామని చెప్పిన పించను ఏమైందని ప్రశ్నించారు. ఎందుకు పెన్షన్ తీసేశారని ప్రశ్నిస్తే కారణాలు చెప్పలేక బుకాయిస్తున్నారని ఆరోపించారు. నారా లోకేష్ మంత్రిగా ఫెయిల్ అయ్యారని, డిఎస్సీ అవినీతి మయం అయిందని, ఇంక పెద్ద పదవి ఇస్తే ఇంకేం చేస్తారో అని అనుమానాలు వ్యక్తం చేశారు. కూటమి పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని అన్నారు.

## డాక్టర్ కుక్కమూడి ప్రసాద్ జన్మదిన వేడుకలు సందర్భంగా..





**పేద విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ**

**జనసముద్రంన్యూస్, మాచర్ల నియోజకవర్గం, దుర్గి మండలం, జూన్ 12 ;**

పల్నాడు జిల్లా ఎస్సీ, ఎస్టీ, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్, ఉత్తమ సేవా అవార్డు గ్రహీత మరియు దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కుక్కమూడి ప్రసాద్ జన్మదిన వేడుకలు శుక్రవారం దుర్గిలోని హరిజనవాడ మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల నందు ఘనంగా జరిగాయి. ప్రసాద్ జన్మదిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దుర్గి తహశీల్దార్ వరకుమార్ హాజరై మాట్లాడుతూ.. సమాజానికి, పేద ప్రజలకు సేవ చేయాలనే తపన కలిగిన వ్యక్తి కుక్కమూడి ప్రసాద్ అని, ఆయన జన్మదిన సందర్భంగా పేద విద్యార్థులకు నోట్ బుక్స్ ,పెన్నులు పంపిణీ చేయటం హర్షించదగ్గ విషయమని

ఈ సందర్భంగా ప్రసాద్ ను అభినందిస్తూ ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఎంఈఓ బెంజిమెన్ మాట్లాడుతూ

ప్రసాద్ జన్మదిన వేడుకలు అందరికి గుర్తుండేలా ఆదర్శంగా నోట్ బుక్స్ పెన్నులు ఇవ్వడం గొప్ప విషయమని స్వీట్స్, పండ్లు ఇస్తే అవి గుర్తు ఉండవని, విద్యార్థులకు ఉపయోగపడేలా మంచి ఆలోచనతో నోట్బుక్స్ పెన్నులు పిల్లకు ఇవ్వడం మంచి శుభ పరిణామం అని,సమాజం కోసం ఆయన అందిస్తున్న సేవలను వివరిస్తూ కొనియాడారు. భవిష్యత్తులో మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని కోరారు.

దళిత బహుజన భీమ్సేన రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు జార్జి,హెచ్ఎం

వై.ఏడుకొండలురావు,, ఏపీ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్ట్ వెల్ఫేర్ ఆర్గనేషన్ రాష్ట్ర అధ్యక్షులు గురజాల అప్పారావు, బిజెపి నాయకులు వెలిదండి శ్రీనివాసరావు, టీచర్ రమేష్ బాబు ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు కందుకూరి రమేష్ మాట్లాడుతూ.. బడుగు, బలహీన వర్గాల వారి అభ్యున్నతి కోసం వారి హక్కుల కోసం, అంబేద్కర్ ఆశయాల కోసం సామాజిక సమానత్వం కోసం పేద ప్రజలకు సేవలందించుటకు నిరంతరం కృషి చేస్తున్న వ్యక్తి ప్రసాద్ అని ఈ సందర్భంగా ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో మరెన్నో సేవలందించి ఉన్నత స్థాయికి ఎదగాలని మరెన్నో అవార్డులు తీసుకోవాలని భగవంతుడు ఆయనకు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని వారు కోరారు. అనంతరం తహశీల్దార్ వర కుమార్, ఎంఈఓ బెంజిమెన్ స్కూల్ హెచ్ఎం, టీచర్స్, స్కూల్ చైర్మన్ జేమ్స్ ప్రజాసంఘాల నాయకులు చేతుల మీదుగా 60 మంది విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు.

## ట్రాక్టర్‌ను ఢీకొట్టిన రాజు బస్సు

**తృటిలో తప్పిన పెను ప్రమాదం**

**జనసముద్రం న్యూస్, మదనపల్లె, జూన్ 11:- :**

బెంగళూరు నుంచి ప్రయానీకులతో మదనపల్లె కు వస్తున్న రాజు బస్సు కర్ణాటకలో ట్రాక్టర్‌ను ఢీకొంది. తృటిలో పెను ప్రమాదం తప్పిన ఈ ఘటన గురువారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు.. కర్ణాటకలోని సునకల్లుకు చెందిన రైతు రెడ్డెప్ప తన మామిడి తోటలో కాయలు కోయించి తన ట్రాక్టర్‌లో శ్రీనివాసపురంలోని మార్కెట్‌కు గంగడు, కిట్టలతో పంపించారు. వారు కాయలు మార్కెట్‌లో దింపి తిరిగి ఇంటికి వస్తుండగా, మంచినీళ్లకోట వద్ద బెంగళూరు నుంచి వస్తున్న రాజు బస్సు ట్రాక్టర్‌ను వెనక నుంచి ఢీకొట్టింది. దీంతో ట్రాక్టర్ బోల్తాపడి గంగడు, కిట్టలు తీవ్రంగా గాయపడ్డారు. బాదితులను శ్రీనివాసపురం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. బస్సులోని ప్రయాణికులకు ఎలాంటి గాయాలు కాలేదు. తృటిలో పెను ప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు. కేసు దర్యాప్తులో ఉందని అక్కడి పోలీసులు తెలిపారు.







## కూటమికి కౌంటర్ డౌన్ ప్రారంభం

**మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు, జెట్టి గురునాథరావు**

**జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, జూన్ 12,**

ఏలూరు జిల్లా, పోలవరం నియోజకవర్గం, కొయ్యలగూడెం జాతీయ ప్రధాన రహదారిపై వెన్నుపోటుకు రెండేళ్లు కార్యక్రమంలో ర్యాలీ నిర్వహిస్తున్న తెల్లం బాలరాజు జెట్టి గురునాథరావు తదితరులు, కొయ్యలగూడెం మండలం కన్నాపురం లో అభిమానులను ఆప్యాయంగా పలకరిస్తూ మోటార్ బైక్ ర్యాలీ చేస్తున్న తెల్లం బాలరాజు, కొయ్యలగూడెం లో వెన్నుపోటుకు రెండేళ్లు నిరసన కార్యక్రమంలో భారీగా తరలి వచ్చిన వైఎస్ఆర్సిపి శ్రేణులు, కొయ్యలగూడెంలో త్రిబుల్ ఆర్ సెంటర్లో ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తున్న తెల్లం బాలరాజు, కూటమి ప్రభుత్వానికి కౌంట్ డౌన్ ప్రారంభం అయిందని వచ్చే మూడేళ్లు దానికి దినదిన గండమేనని వైఎస్ఆర్సిపి పోలవరం నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు పేర్కొన్నారు, కొయ్యలగూడెం లోని త్రిబుల్ ఆర్ సెంటర్ లో నిర్వహించిన బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి ఆయన వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి, బందర్ పార్లమెంట్ నియోజకవర్గ అబ్జర్వర్ జెట్టి గురునాథరావుతో కలిసి ప్రసంగించారు. అమలుకు సాధ్యం కాలేని హామీలతో చంద్రబాబు నాయుడు ప్రజలను మోసం చేసి పాలనలోకి వచ్చిన అనంతరం రాష్ట్రం అభివృద్ధికి ఆమడ దూరంలో ఆగిపోయింది అన్నారు. మహిళలను ఆదుకోవడానికి ప్రతినెలా అందిస్తానన్న 1500, నిరుద్యోగ భృతి, ఏమయ్యాయని నిలదీశారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఇప్పటివరకు రుణాలు అందచేయకపోవడం సిగ్గుచేటు అన్నారు, అమరావతి రాజధానిగా నమ్మించి ప్రజలను భ్రమరావతిగా పిలుచుకునే స్థాయికి తీసుకువెళ్లారన్నారు. సిఆర్డిఏ పేరున రైతుల భూములను కూటమి ప్రభుత్వం కాజేసి వాటిని కార్పొరేట్ సంస్థలకు దోచిపెడుతుందన్నారు, చంద్రబాబు సత్యం చెబితే తల వెయ్యి ముక్కలవుతుందంటూ మహానేత వైయస్సార్ అంటూ ఉండేవారని అది యదార్థమేనని అన్నారు. వంచన, మోసం, కపటం, కుళ్ళు, స్వతంత్రాలైన దుష్ట చతుష్టయ కలబోతే చంద్రబాబు నాయుడు అన్నారు. భవిష్యత్తులో చంద్రబాబు అనే పేరు కూడా తమ పిల్లలకి ప్రజలు పెట్టుకోరు అంటూ ఎద్దేవా చేశారు.






స్థానిక ఎన్నికలు నిర్వహించడానికి చంద్రబాబు నాయుడు జంకుతున్నారని జెట్టి గురునాధరావు పేర్కొన్నారు. వర్జీనియా పొగాకు రైతులను కష్ట సమయంలో ఉండగా జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం మార్క్ ఫెడ్ ప్రవేశపెట్టి ఆదుకుందని కానీ ఇప్పుడు పరిస్థితి అలా లేదు అన్నారు. పొగాకు రైతులను ఆదుకునేందుకు ఎన్ఎల్ఎస్ పరిధిలోని పోలవరం, చింతలపూడి, గోపాలపురం నియోజకవర్గాల వైఎస్ఆర్సిపి ఇన్చార్జిలతో కలసి రైతులకు మద్దతుగా పోరుబాట సంకల్పించామని జెట్టి తెలిపారు. వైయస్సార్, వంగవీటి, అల్లూరి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. పార్లమెంటరీ కార్యదర్శి మంతెన సోమరాజు, జిల్లా అధికార ప్రతినిధి దాసరి విష్ణు, అబ్జర్వర్ కనుమూరి శివరామరాజు, వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్లు తుమ్మలపల్లి గంగరాజు,అల్లూరి రత్నాజి,బుగ్గా మురళి, శ్రీనురాజు,చందా ప్రసాద్, తాండ్ర రాజేష్, కె శ్రీనివాస్ గౌడ్,ఎంపీపీలు సుంకర వెంకటరెడ్డి, తెల్లం రమణ, గంజి మాల రామారావు,, జెడ్పీటీసీ మోడియం రామతులసి,జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు వాసిరెడ్డి మధు, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు తాళ్లూరి ప్రసాద్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ చిక్కాల దుర్గాప్రసాద్, రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి గంటా శ్రీను, రాష్ట్ర ప్రచార కార్యదర్శులు, చిటికెన శ్రీను, తమ్మిర్చి బ్రహ్మన్న తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి శాశ్వత నిత్యాన్నదానానికి విరాళం.

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూన్ 12 ద్వారకాతిరుమల ప్రతినిధి.**



ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శాశ్వత నిత్యాన్నదాన పథకానికి శుక్రవారం టీ నర్సాపురం మండలం రాజు పోతేపల్లి వాస్తవ్యులు గన్నవరపు లక్ష్మి పతి శర్మ కుటుంబ సభ్యులు రూ.1,00,116/- విరాళాన్ని ఆలయ కార్యాలయంలో చెక్కు ద్వారా జమ చేశారు. దేవస్థానం ఏఈవో మెట్టపల్లి దుర్గారావు దాతలను అభినందించి, స్వామివారి ప్రసాదాలను, నిత్యాన్నదాన బ్రాండ్ పత్రాన్ని అందజేశారు.

# దారిదోపిడీ కేసులో ముగ్గురు నిందితులకు రెండేళ్ల కఠిన కారాగార శిక్ష మరియు జరిమానా విధిస్తూ న్యాయస్థానం తీర్పు

హైదరాబాద్ (కుల్సుంపుర): కుల్సుంపుర పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఒక దారిదోపిడీ కేసులో నిందితులుగా ఉన్న ముగ్గురు వ్యక్తులకు నేరం రుజువుకావడంతో గౌరవ న్యాయస్థానం రెండేళ్ల కఠిన కారాగార శిక్ష మరియు జరిమానా విధిస్తూ ఈరోజు సంచలన తీర్పు వెల్లడించింది. కేసు వివరాలు: గత ఏడాది 14-04-2025 నాడు జియాగూడలోని 100 ఫీట్ రోడ్డు సమీపంలో ముగ్గురు వ్యక్తులు ఫిర్యాదుదారుడిని కత్తితో బెదిరించి, ఒక శామ్‌సంగ్ మొబైల్ ఫోన్ మరియు రూ. 5,000/- నగదును బలవంతంగా దోచుకెళ్లారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కుల్సుంపుర పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నెం. 57/2025, ఖ/ం 309(4) తీ/ష 3(5) దీచీూ కింద కేసు నమోదైంది. పోలీసుల దర్యాప్తు: ఈ కేసులో దర్యాప్తు అధికారి (×ూ), గోల్కొండ జోన్ కంట్రోల్ రూమ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎమ్. వరప్రసాద్ గారు ముమ్మర దర్యాప్తు జరిపారు. 16-04-2025 నాడు నిందితులు ూ1 మహ్మద్ ముబీన్, ూ2 మహ్మద్ ముజఫర్ అలీ ఖాన్‌లను అదుపులోకి తీసుకోగా, పరారీలో ఉన్న ూ3 మహ్మద్ షాఫైజ్ పటేల్‌తో కలిసి ఈ నేరానికి పాల్పడినట్లు అంగీకరించారు. నిందితుల నుండి చోరీకి గురైన మొబైల్ ఫోన్, నేరానికి ఉపయోగించిన మోటార్ సైకిల్ మరియు కత్తిని పంచనామా సమక్షంలో రికవరీ చేశారు. పక్కా సాక్ష్యాధారాలతో కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేయడం జరిగింది. న్యాయస్థానం తీర్పు: గౌరవ హైదరాబాద్ ఏ× అడిషనల్ చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ (ూజజీవీ) న్యాయమూర్తి శ్రీ జి. ప్రభాకర్ గారు ఈ కేసును సమగ్రంగా విచారించారు. ప్రాసిక్యూషన్ తరపున అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ (ూూూ) శ్రీమతి బి. ప్రేమలత గారు బలమైన సాక్ష్యాధారాలను కోర్టు ముందు ప్రవేశపెట్టారు. కోర్టు డ్యూటీ ఆఫీసర్ (జఋా) డి. వెంకటేశ్వర్లు (ూజ 30964), సమ్మన్స్ అధికారి సిహెచ్. శ్రీశైలం (ూజ 4579) ల సమన్వయంతో సాక్షులను సకాలంలో కోర్టులో ప్రవేశపెట్టారు. నేరం పూర్తిగా రుజువు కావడంతో గౌరవ న్యాయమూర్తి ఈరోజు (12.06.2026) తీర్పునిస్తూ.. నిందితులు ూ1 మహ్మద్ ముబీన్, ూ2 మహ్మద్ ముజఫర్ అలీ ఖాన్, ూ3 మహ్మద్ షాఫైజ్ పటేల్‌లను దోషులుగా నిర్ధారించారు. ఖ/ం 271(2) దీచీూ ప్రకారం ముగ్గురు నిందితులకు 02 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష (=అస్త్రశీతీశీబం ×ఎజూతీఅంశీఅఎవత్) మరియు రూ. 100/- చొప్పున జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా ఒక నెల సాధారణ శిక్ష అనుభవించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. సాక్ష్యాధారాలను పకడ్బందీగా సేకరించి నిందితులకు శిక్ష పడేలా కృషి చేసిన దర్యాప్తు అధికారికి, ప్రాసిక్యూషన్ బృందానికి మరియు పోలీస్ సిబ్బందికి కుల్సుంపుర ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎ. రాములు గారు అభినందనలు తెలియజేశారు.

# సమ్మక్క--సారక్క బ్యారేజ్‌కు మార్గం సుగమం

- ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణు దేవ్ సాయితో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక భేటీ
- సమ్మక్క--సారక్క ప్రాజెక్టు ఎన్‌ఓసీ కోసం తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక చొరవ
- అంతర్‌రాష్ట్ర సత్సంబంధాలతో ప్రాజెక్టు అనుమతులకు వేగం
- సానుకూలంగా స్పందించిన ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి
- సర్వే ఖర్చుల కోసం రూ.9.883 కోట్లు విడుదల చేసిన తెలంగాణ ప్రభుత్వం
- ముంపు ప్రభావిత భూములకు చట్టబద్ధ పరిహారం చెల్లించేందుకు సిద్ధం
- 4.40 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణకు భారీ ఊతం
- రామప్ప--పాకాల లింక్ కాలువ ద్వారా అదనంగా 30 వేల ఎకరాలకు సాగునీరు
- దేవాదుల ఆయకట్టు స్థిరీకరణతో పాటు వందల గ్రామాలకు తాగునీటి ప్రయోజనం

**మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి**



గోదావరి నదిపై నిర్మించ తలపెట్టిన సమ్మక్క--సారక్క బ్యారేజ్ / సమ్మక్క సాగర్ ప్రాజెక్టు అనుమతుల సాధనలో తెలంగాణ ప్రభుత్వం మరో కీలక ముందడుగు పడిందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. గురువారం రాత్రి హైదరాబాద్‌కు వచ్చిన ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి శ్రీ విష్ణు దేవ్ సాయి తో హైదరాబాద్‌లోని పార్క్ హయత్‌లో రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ఘనంగా స్వాగతించారు. అనంతరం రాష్ట్ర నీటిపారుదల శాఖ ఇంజినీరింగ్ అధికారుల బృందంతో కలిసి ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రితో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఛత్తీస్‌గఢ్--తెలంగాణ రాష్ట్రాల సరిహద్దు ప్రాంతంలో నిర్మించ తలపెట్టిన సమ్మక్క--సారక్క ప్రాజెక్టుపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రాజెక్టు డీపీఆర్‌ను కేంద్ర జల సంఘం తుది పరిశీలనకు తీసుకెళ్లేందుకు అవసరమైన అభ్యంతర రహిత పత్రం --- ఎన్‌ఓసీ --- జారీ చేయాలని తెలంగాణ ప్రభుత్వం తరపున మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారిక విజ్ఞాపన పత్రాన్ని ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రికి సమర్పించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గోదావరి జలాల వినియోగం, పెండింగ్ నీటిపారుదల ప్రాజెక్టుల పూర్తి, రైతాంగానికి శాశ్వత సాగునీటి భద్రత కల్పించడం వంటి అంశాలకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. సమ్మక్క--సారక్క బ్యారేజ్ తెలంగాణ రైతాంగానికి అత్యంత కీలకమైన ప్రాజెక్టు అని ఆయన వివరించారు. ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి శ్రీ విష్ణు దేవ్ సాయి గారు తెలంగాణ ప్రభుత్వ విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించారని, అంశాన్ని సానుభూతితో పరిశీలిస్తామని హామీ ఇచ్చారని మంత్రి తెలిపారు. ఈ పరిణామం సమ్మక్క--సారక్క ప్రాజెక్టు అనుమతుల ప్రక్రియలో కీలక మలుపుగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. కేంద్ర జల సంఘంలోని అంతర్‌రాష్ట్ర వ్యవహారాల డైరెక్టరేట్ మినహా మిగతా అన్ని ప్రధాన డైరెక్టరేట్ల నుంచి ప్రాజెక్టుకు ఇప్పటికే అనుమతులు లభించాయని మంత్రి వెల్లడించారు. ఎన్‌ఓసీ లేకపోవడం వల్ల మాత్రమే డీపీఆర్ తుది పరిశీలన నిలిచిపోయిన విషయాన్ని ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన తెలిపారు. ప్రాజెక్టు ముంపు, బ్యాక్‌వాటర్ ప్రభావిత ప్రాంతాలపై ఇరు రాష్ట్రాల ఇంజినీర్లు ఇప్పటికే సంయుక్త సర్వే నిర్వహించారని మంత్రి తెలిపారు. మరింత ఖచ్చితమైన సర్వే కోసం ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం కోరిన నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం పూర్తి సహకారం అందించిందన్నారు. సర్వే ఖర్చుల కోసం రూ.9.883 కోట్లను 2026 ఏప్రిల్‌లో ఛత్తీస్‌గఢ్ జలవనరుల శాఖకు విడుదల చేసినట్లు ఆయన వివరించారు. ప్రస్తుతం బీజాపూర్ జిల్లాలో సర్వే పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ముంపు లేదా బ్యాక్‌వాటర్ ప్రభావిత భూములు గుర్తించిన పక్షంలో చట్టబద్ధంగా పరిహారం చెల్లించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి స్పష్టం చేశారు. అవసరమైతే పరిహార మొత్తాన్ని ముందుగానే డిపాజిట్ చేసేందుకు కూడా తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వానికి తెలియజేసినట్లు ఆయన పేర్కొన్నారు. సమ్మక్క--సారక్క ప్రాజెక్టు మూలాలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించిన పీవీ నరసింహారావు కంతనపల్లి సుజల స్రవంతి పథకంలో ఉన్నాయని మంత్రి వివరించారు. గోదావరి నదిపై కంతనపల్లి వద్ద బ్యారేజ్ నిర్మించి ఎస్సారెస్పీ స్టేజ్--2 ఆయకట్టును స్థిరీకరించడం లక్ష్యంగా ఈ ప్రాజెక్టు రూపొందించబడిందన్నారు. 2009 ఫిబ్రవరి 10న జారీ చేసిన జీఓ ఎంఎస్ నెం.27 ద్వారా ప్రాజెక్టుకు పరిపాలనా అనుమతి లభించిందని, 2012 మార్చి 2న కేంద్ర జల సంఘం డీపీఆర్ తయారీకి సూత్రప్రాయ అనుమతి ఇచ్చిందని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నీటిపారుదల రంగ పునర్వ్యవస్థీకరణలో భాగంగా ప్రాజెక్టును పునఃరూపకల్పన చేశారని మంత్రి తెలిపారు. సాంకేతిక అధ్యయనాల అనంతరం బ్యారేజ్‌ను ములుగు జిల్లాలోని తుపాకులగూడెం వద్ద నిర్మించడం సాంకేతికంగా, ఆర్థికంగా మరింత ప్రయోజనకరమని తేలిందన్నారు. ఈ మార్పుతో ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో ముంపు ప్రభావం గణనీయంగా తగ్గిందని వివరించారు. సమ్మక్క--సారక్క బ్యారేజ్ ద్వారా గోదావరి నుంచి 46.96 టీఎంసీల నీటిని మళ్లించి ఎస్సారెస్పీ స్టేజ్--2 కింద 4.40 లక్షల ఎకరాల ఆయకట్టును స్థిరీకరించనున్నట్లు మంత్రి తెలిపారు. అదనంగా రామప్ప--పాకాల లింక్ కాలువ ద్వారా మరో 30 వేల ఎకరాలకు కొత్తగా సాగునీటి సౌకర్యం కల్పించనున్నట్లు చెప్పారు. ఈ ప్రాజెక్టు ద్వారా సూర్యాపేట జిల్లాలో 2,34,199 ఎకరాలు, మహబూబాబాద్ జిల్లాలో 96,494 ఎకరాలు, ఖమ్మం జిల్లాలో 85,774 ఎకరాలు, వరంగల్ జిల్లాలో 22,422 ఎకరాలు, జనగామ జిల్లాలో 1,111 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణకు ప్రయోజనం కలుగుతుందని ఆయన తెలిపారు. రామప్ప--పాకాల లింక్ కాలువ ద్వారా ములుగు జిల్లాలో 8,000 ఎకరాలు, వరంగల్ నర్సంపేట ప్రాంతంలో 22,000 ఎకరాలకు సాగునీరు అందే అవకాశం ఉందన్నారు. ఇదే కాకుండా జె. చొక్కారావు దేవాదుల ఎత్తిపోతల పథకంలోని కొంత ఆయకట్టు స్థిరీకరణకు కూడా ఈ ప్రాజెక్టు ఉపయోగపడుతుందని మంత్రి తెలిపారు.

ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాల్లోని వందలాది గ్రామాలకు తాగునీటి ప్రయోజనం చేకూరుతుందని వివరించారు. ప్రాజెక్టు డీపీఆర్‌ను 2021 ఆగస్టు 31న కేంద్ర జల సంఘానికి సమర్పించినట్లు మంత్రి తెలిపారు. హైడ్రాలజీ డైరెక్టరేట్, కాస్ట్ ఎస్టిమేట్స్ డైరెక్టరేట్, గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ, కేంద్ర భూగర్భ జల మండలి సహా పలు ప్రధాన అనుమతులు ఇప్పటికే లభించాయని చెప్పారు. 2024 జూలై నుంచి 2026 జనవరి వరకు కేంద్ర జల సంఘం కోరిన వివరణలన్నింటికీ తెలంగాణ నీటిపారుదల శాఖ సమగ్ర సమాధానాలు సమర్పించిందన్నారు. ఎన్‌ఓసీ సాధన కోసం తెలంగాణ ప్రభుత్వం గత రెండేళ్లుగా నిరంతరంగా కృషి చేస్తోందని మంత్రి పేర్కొన్నారు. 2024 ఏప్రిల్ 26, ఆగస్టు 12, 2025 జనవరి 24, ఏప్రిల్ 23 తేదీల్లో ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వానికి అధికారిక లేఖలు రాసినట్లు తెలిపారు. 2025 సెప్టెంబర్ 22న రాయ్‌పూర్‌లో ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రిని స్వయంగా కలిసి ఇదే అంశాన్ని ప్రస్తావించినట్లు గుర్తు చేశారు. అంతే గాకుండా కేంద్ర జలశక్తి శాఖ మంత్రి శ్రీ సి.ఆర్. పాటిల్ గారితో, కేంద్ర జల సంఘం చైర్మన్‌తో కూడా ఈ అంశంపై చర్చలు జరిపినట్లు మంత్రి తెలిపారు. 2025 నవంబర్, డిసెంబర్ నెలల్లో కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖకు ప్రత్యేక విజ్ఞప్తులు పంపి అనుమతుల ప్రక్రియను వేగవంతం చేయాలని కోరినట్లు వివరించారు. ప్రస్తుతం సర్వే పనులు కొనసాగుతుండటం, తెలంగాణ ప్రభుత్వం అవసరమైన నిధులు విడుదల చేయడం, ముంపు ప్రభావితులకు నష్టపరిహారం చెల్లించేందుకు ముందుకు రావడం, రెండు రాష్ట్రాల మధ్య సానుకూల వాతావరణం నెలకొనడం వల్ల ఎన్‌ఓసీ త్వరలోనే లభించే అవకాశాలు మెరుగయ్యాయని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం ఎన్‌ఓసీ జారీ చేసిన వెంటనే కేంద్ర జల సంఘం అంతర్‌రాష్ట్ర వ్యవహారాల డైరెక్టరేట్ డీపీఆర్ తుది పరిశీలన పూర్తి చేస్తుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. దీంతో సమ్మక్క--సారక్క బ్యారేజ్ అమలుకు ఉన్న చివరి ప్రధాన పరిపాలనా అడ్డంకి కూడా తొలగిపోయే అవకాశం ఉందని ఆయన స్పష్టం చేశారు. రైతుల ప్రయోజనాలు, సాగునీటి భద్రత, తాగునీటి అవసరాలు, అంతర్‌రాష్ట్ర సత్సంబంధాలు --- ఈ నాలుగు అంశాలను దృష్టిలో పెట్టుకుని తెలంగాణ ప్రభుత్వం సమ్మక్క--సారక్క ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్తోందని మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.

# గ్లోబల్ లాజిస్టిక్స్ డెస్టినేషన్ గా తెలంగాణ

- 'లాజిస్టిక్స్ పాలసీ 2.0' ద్వారా మౌలిక వసతుల వృద్ధికి పెద్దపీట
- లాజిస్టిక్స్ లోనూ సమర్థవంతంగా ఎమర్జింగ్ టెక్నాలజీస్ వినియోగం
- 'ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ షిప్పింగ్ అండ్ లాజిస్టిక్స్'లో మంత్రి శ్రీధర్ బాబు

గ్లోబల్ లాజిస్టిక్స్ డెస్టినేషన్ గా తెలంగాణను తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. రాబోయే రోజుల్లో ఈ రంగంలో ఎదురయ్యే సవాళ్లను అధిగమిస్తూ, సరికొత్త అవకాశాలను అందిపుచ్చుకునేలా రాష్ట్రంలో 'ఫ్యూచర్ రెడీ ఎకో సిస్టం'ను చిత్తశుద్ధితో అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్(ఎఫ్ టీసీసీఐ) ఆధ్వర్యంలో శుక్రవారం హెచ్ఐసీసీ నోవాటెల్ లో నిర్వహించిన 'ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ షిప్పింగ్ అండ్ లాజిస్టిక్స్ 2026'కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... ఎగుమతుల సన్నద్ధత సూచీలో దేశవ్యాప్తంగా తెలంగాణ ఎనిమిదో స్థానంలో నిలిచిందన్నారు. అదే... సముద్ర తీరం లేని

## అంగన్వాడీ చిన్నారులకు సర్టిఫికెట్ల పంపిణీ

**అర్ధవీడు జూన్12 (జన సముద్రం న్యూస్)**





అర్ధవీడు మండలం కోడ్ నెం. 140 అంగన్వాడీ కేంద్రంలో ఐదు ప్లస్ చిన్నారులకు సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మండలంలోని వివిధ అంగన్వాడీ కేంద్రాల నుంచి వచ్చిన చిన్నారులకు హెచ్‌ఎం శ్రీను నాయక్ చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా చిన్నారుల భవిష్యత్తుకు పునాది అంగన్వాడీ విద్యేనని, పిల్లల్లో మానసిక, శారీరక వికాసానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని ఆయన తెలిపారు. అనంతరం "అంగన్వాడీ పిలుస్తుంది" అనే అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎం శ్రీనివాస్, అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నాటు సారాయి స్థావరాలపై దాడులు

**ఐదుగురు అరెస్ట్.**

**1200 లీటర్ల ఊట ధ్వంసం.**

**తూర్పుగోదావరి/ సీతానగరం/ జూన్ 12/ జనసముద్రం న్యూస్**

తూర్పు గోదావరి జిల్లా మద్యనిషేధ మరియు అబ్కారీ డిప్యూటీ కమీషనర్ డాక్టర్ ఏనుగుల చైతన్య మురళి ఆదేశాల మేరకు జిల్లాలో నాటు సారాయి స్థావరాలపై అధికారులు ముమ్మర దాడులు నిర్వహించారు. అసిస్టెంట్ కమీషనర్ యం. వినయ్ బాబు, జిల్లా అబ్కారీ అధికారి శ్రీలత సంయుక్త ఆధ్వర్యంలో పలు స్టేషన్ల ఇన్స్పెక్టర్లు, సిబ్బందితో కలిసి సీతానగరం మండలం పరిధిలోని గోదావరి లంకలు, గ్రామాల్లో ఈ సోదాలు చేపట్టారు. ఈ దాడుల్లో నాటు సారాయి తయారీకి సిద్ధంగా ఉంచిన 1200 లీటర్ల పులిసిన బెల్లపు ఊటను అధికారులు ధ్వంసం చేశారు. అలాగే సారాయి విక్రయిస్తున్న కాటవరానికి చెందిన గుబ్బల అర్జునుడు, నీలం వరలక్ష్మి, చీపురుపల్లి కి చెందిన జనపాల నాగమణి, తుమ్మల మంగమ్మ, అచ్చియ్యపాలెంకు చెందినతుమ్మల మంగమ్మ అనే ఐదుగురిని అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి 25 లీటర్ల నాటు సారాయిని స్వాధీనం చేసుకున్నారు. సత్ప్రవర్తన నిమిత్తం 12 మంది ముద్దాయిలను సీతానగరం తహసిల్దార్ ముందు హాజరుపరచగా గతంలో బైండ్ ఓవర్ లో ఉండి, మరల కేసుల్లో పట్టుబడిన నలుగురు వ్యక్తులకు 50 వేల రూపాయల జరిమానా విధించినట్లు కోరుకొండ స్టేషన్ హౌస్ ఆఫీసర్ జె. శ్రీనివాస బాలాజీ తెలిపారు.

# మునికూడలిని మోడల్ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

**తూర్పుగోదావరి/ సీతానగరం/ జూన్ 12/ జనసముద్రం న్యూస్**





రాబోయే పుష్కరాల నిమిత్తం సీతానగరం మండలం మునికూడలి గ్రామ పంచాయితీని 'మోడల్ గ్రామం'గా, ఇక్కడి ఘాట్‌ను 'మోడల్ ఘాట్'గా అభివృద్ధి చేసేందుకు ఉన్నతాధికారులు ముమ్మర కసరత్తులు ప్రారంభించారు. ఇందులో భాగంగా గ్రామంలో డ్రెయిన్లు, కల్వర్టులు, సీసీ రోడ్ల నిర్మాణ పనులపై ప్రత్యేక దృష్టి సారించారు. గ్రామాన్ని స్వచ్ఛ గ్రామంగా మార్చేందుకు ప్రజల్లో అవగాహన కల్పించేలా ఎస్ హెచ్ జి సభ్యులు, యూత్ మెంటర్స్, గ్రామ ప్రజలతో ఒక ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు తడి, పొడి చెత్తను వేరు చేసి హరిత రాయబారులకు అందించాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలని అధికారులు కోరారు. అలాగే శానిటేషన్ సిబ్బందితో డ్రెయిన్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిజిపిఓ వి. శాంతామణి, డి డి ఓ పి. వీణాదేవి,డిపిఎల్వో ఎన్. నాగలత , ఎంపీడీవో ఎం. భారతి , డిప్యూటీ ఎంపీడీవోలు కె.వి.ఎస్.ఎస్.ఎస్. మూర్తి, ఎం.వి. రెడ్డి మరియు పుష్కర కమిటీ సభ్యులు పాల్గొన్నారు. అందరి భాగస్వామ్యంతో గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయాలని ఈ సమావేశంలో చర్చించారు.

# సీతానగరం ఎస్ఐగా శ్రీనివాస్ నాయక్ బాధ్యతల స్వీకరణ

**తూర్పుగోదావరి/ సీతానగరం/ జూన్ 12/ జనసముద్రం న్యూస్**



అనపర్తి నుండి బదిలీపై వచ్చిన ఎల్. శ్రీనివాస్ నాయక్ శుక్రవారం సీతానగరం పోలీస్ స్టేషన్ నూతన సబ్-ఇన్‌స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ, ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తానని చెప్పారు. సమస్యలు ఉంటే ప్రజలు నిర్భయంగా పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని కోరారు. కాగా, ఇక్కడ పనిచేసిన ఎస్ఐ బి. వినయ్ ప్రతాప్ అనపర్తికి బదిలీ అయ్యారు.

# 24,25వ వార్డుల్లో జరిగిన యుహెచ్ఎస్ఎన్ సి మీటింగ్

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల టౌన్, జూన్ 12;**



మాచర్ల పట్టణంలోని 24,25వ వార్డులోని సచివాలయంలో అంగన్వాడీ, శిశు సంక్షేమం, వార్డు ప్రజల ఆరోగ్యం గురించి శుక్రవారం "యుహెచ్ఎస్ఎన్ సి" మీటింగ్ జరిగింది. ఈ మీటింగ్ లో 25వ వార్డు ఇంచార్జ్ దొడ్డా. చందు, 24వ వార్డు ఇంచార్జి కోమటి. వీరు, తెలుగుదేశం పార్టీ నాయకులు ఎస్కే బాషా, ఏఎన్ఎం, ఆశావర్కర్, సచివాలయ సిబ్బంది, గర్భిణీ స్త్రీలు మరియు వార్డు మహిళా పెద్దలు పాల్గొనటం జరిగింది.

# రమణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా స్కూల్ పిల్లలకి బుక్స్, పెన్నులు పంపిణీ చేయనున్న శివారెడ్డి

**జనసముద్రంన్యూస్, మాచర్ల నియోజకవర్గం, పల్నాడు జిల్లా, జూన్ 12 ;**

విద్యాసంస్థలు రీ ఓపెనింగ్ అయిన నేపథ్యంలో మాచర్ల నియోజకవర్గం లోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో చేరే విద్యార్థులకు రమణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా బుక్స్, పెన్నులు లాంటి మెటీరియల్స్ ఇవ్వాలని ట్రస్ట్ వ్యవస్థాపకులు నవులూరి శివారెడ్డి నిర్ణయించారు. కావున విద్యాసంస్థలు రమణ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు నవులూరి శివారెడ్డి, సెల్ నెంబర్.. 97610 88999 లో సంప్రదించగలరు. దాతలు ఎవరైనా ఉంటే ముందుకొచ్చి డొనేషన్స్ ఇవ్వాలని ఈ సందర్భంగా శివారెడ్డి విజ్ఞప్తి చేశారు.



నవులూరి శివారెడ్డి,
రమణ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు.